# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 223 (కాంప్లిమెంటరీ కాపీ) 30-4 - 2024 పేజీలు : 12

Digital Edition




## సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ

ఢిల్లీ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఫేక్ వీడియోపై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. మే 1వ తేదీకల్లా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. రిజర్వేషన్ల అంశం మీద అమిత్ షాపై కాంగ్రెస్ నేతలే ఫేక్ వీడియోను క్రియేట్ చేశారని బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా చెప్పినట్లుగా ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేస్తోందని ఢిల్లీ, హైదరాబాద్‌తో పాటు పలురాష్ట్రాల్లో బీజేపీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డికి సమన్లు జారీ చేశారు. వివరాలు 2లో



## ఒక్కరు కాదు..ఇద్దరు!

వివరాలు 2లో

ఒక్క నియోజకవర్గానికి ఇద్దరు, ముగ్గురు ఎంపీలు




## కేసీఆర్ ప్రభుత్వం వనరులను దోచుకొని
# తెలంగాణను అప్పులపాలు చేసింది: భట్టివిక్రమార్క

- కరెంట్ కోతలు లేకున్నప్పటికీ పవర్ పోతుందని దిగజారి మాట్లాడుతున్నారని మండిపాటు
- కేసీఆర్ సిగ్గులేకుండా బస్సు యాత్రల పేరుతో తిరుగుతున్నారని విమర్శ
- జనాభా దామాషా పద్ధతిన వనరుల పంపిణీ జరగాలని వ్యాఖ్య

కేసీఆర్ ప్రభుత్వం వనరులను దోచుకొని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ రోజురోజుకు దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. కరెంట్ కోతలు లేకున్నప్పటికీ... ఎప్పటికీ పవర్ పోతుందని దిగజారి మాట్లాడుతున్నారన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం సరికాదన్నారు. వివరాలు 2లో




# తెలంగాణలో మోడీకి ఓట్లడిగే హక్కు లేదు

- విభజన హామీలను అమలుచేసింది లేదు..
- దేవుని పేరుతో కాకుండా అభివృద్ధిపై ఓట్లడిగే దమ్ము బీజేపీకి ఉందా..?
- ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎల్బీనగర్:

రాష్ట్రానికి వచ్చి ఓట్లు అడిగే అర్హత ప్రధాని మోడీకి లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హైదరాబాద్ వనస్థలిపురం రైతు బజార్ వద్ద, అల్వాల్ సర్కిల్ కైకుర్ వద్ద కార్నర్ మీటింగ్‌ల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మోడీ ఏ మొఖం పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారని ప్రశ్నించారు.




## ఏపీ, తెలంగాణలో భానుడి భగభగ

- 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 దాటితే నిప్పుల కుంపటే
- సాయంత్రం 7 దాటిన తగ్గని వేడి
- వేడిగాలులకు జనం విలవిల
- ఉక్కబోతకు ఉక్కిరిబిక్కిరి
- బయట కాలు పెట్టని జనం
- అవసరమైతేనే బయటకు
- నిర్మానుష్యంగా రోడ్లు
- రెడ్ వార్నింగ్ ఇచ్చిన వాతావరణ శాఖ

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు రాయలసీమ, తెలంగాణ జిల్లాల్లో రికార్డు అయ్యాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ రెండ్ వార్నింగ్ ఇచ్చింది. వివరాలు 2లో

## కెన్యాలో తెగిపోయిన డ్యామ్?.. 42 మంది మృతి..



కెన్యా : కొన్ని రోజులుగా అతి భారీ వర్షాలతో అతలాకుతలం అవుతున్న కెన్యాలో ఓ డ్యామ్ తెగిపోయి బీభత్సం సృష్టించింది. నకురు కౌంటీలోని మాయి మహియు పట్టణ సమీపంలోని డ్యామ్ లో నీటి ఒత్తిడికి కట్ట తెగిపోయింది. నీరంతా సమీపంలోని ఊళ్లను ముంచెత్తింది. దీంతో పెద్ద సంఖ్యలో ఇళ్లు కొట్టుకుపోయాయి. రోడ్లు తెగిపోయాయి. ఇప్పటివరకు 42 మంది మృతదేహాలను గుర్తించారు. పెద్ద సంఖ్యలో ఇళ్లు కొట్టుకుపోవడంతో.. చాలా మంది ఆచూకీ తెలియకుండా పోయింది. దీంతో ఇళ్ల శిథిలాల్లో, ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో పేరుకుపోయిన బురదలో మృతదేహాల కోసం గాలిస్తున్నట్టు స్థానిక అధికారులు ప్రకటించారు. మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

### తెలంగాణను బ్రష్టు పట్టించి:
## కోట్లు కొల్లగొట్టారు : మంత్రి సురేఖ



- ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారం
- ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, ఇన్చార్జి నర్సిరెడ్డిలతో కలిసి ఎంపీ అభ్యర్థి ప్రచారం..తెలంగాణను బ్రష్టు పట్టించి: కోట్లు కొల్లగొట్టారు కార్నర్ మీటింగ్ లో మంత్రివర్యులు కొండా సురేఖ వివరాలు 2లో



## మూడు విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు..

హైదరాబాద్ :

దేశంలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. ఇవాళ దేశంలోని పలు ప్రధాన ఎయిర్‌పోర్ట్సకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఆయా విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు

## కేసీఆర్ ప్రభుత్వం వనరులను దోచుకొని తెలంగాణను అప్పులపాలు చేసింది: భట్టివిక్రమార్క

కరెంట్ కోతలు లేకున్నప్పటికీ పవర్ పోతుందని దిగజారి మాట్లాడుతున్నారని మండిపాటు

కేసీఆర్ సిగ్గులేకుండా బస్సు యాత్రల పేరుతో తిరుగుతున్నారని విమర్శ

జనాభా దామాషా పద్ధతిన వనరుల పంపిణీ జరగాలని వ్యాఖ్య

కేసీఆర్ ప్రభుత్వం వనరులను దోచుకొని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ రోజురోజుకు దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. కరెంట్ కోతలు లేకున్నప్పటికీ... ఎప్పటికీ పవర్ పోతుందని దిగజారి మాట్లాడుతున్నారన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం సరికాదన్నారు. కేసీఆర్ ఇంకా సిగ్గులేకుండా బస్సు యాత్రల పేరుతో తిరుగుతున్నారన్నారు. తెలంగాణలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉంటుందన్నారు.

నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిందన్నారు. దేశాన్ని దోపిడీ చేసిందని ఆరోపించారు. అన్ని వర్గాలకు వనరులు, సంపద దక్కాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. జనాభా దామాషా పద్ధతిలో వనరుల పంపిణీ జరగాలన్నారు. క్యాపిటలిస్టులకు బీజేపీ సర్కార్ దోచిపెడుతోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని, ఆస్తులను కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఓయూలో కరెంట్, నీటి సమస్యపై స్పందన

ఓయూలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామని భట్టివిక్రమార్క అన్నారు. విద్యుత్, తాగునీటి సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఓయూలో విద్యార్థులు ఖాళీ చేయాల్సిన అవసరం లేదన్నారు.

# ఏపీ, తెలంగాణలో భానుడి భగభగ

**45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

**ఉదయం 9 దాటితే నిప్పుల కుంపటే**

**సాయంత్రం 7 దాటిన తగ్గని వేడి**

**వేడిగాలులకు జనం విలవిల**

**ఉక్కబోతకు ఉక్కిరిబిక్కిరి**

**బయట కాలు పెట్టని జనం**

**అవసరమైతేనే బయటకు**

**నిర్మానుష్యంగా రోడ్లు**

**రెడ్ వార్నింగ్ ఇచ్చిన వాతావరణ శాఖ**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు రాయలసీమ, తెలంగాణ జిల్లాల్లో రికార్డు అయ్యాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ రెండ్ వార్నింగ్ ఇచ్చింది. రానున్న మూడు రోజుల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తీవ్రమైన ఎండలకు తోడు వడగాల్పులు వీస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది.

హైదరాబాద్, : మీరు ఇళ్ల నుంచి బయటికి వెళ్తున్నారా? బీ కేర్‌ఫుల్!. అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి కాలు బయటపెట్టకండి. ఎందుకంటే, తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ రెడ్ వార్నింగ్ ఇచ్చింది. మరో 3 రోజులపాటు ఎండలు మండిపోతున్నాయని హెచ్చరించింది ఐఎండీ.. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండ వేడికి జనాలు ఒక్కరి బిక్కిరి అవుతున్నారు. ఏప్రిల్ నెల నుంచి కొన్ని జిల్లాల్లో 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. తీవ్రమైన ఎండలకు తోడు వడగాల్పులు వీస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది.

**8 జిల్లాల్లో 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు..**

దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. శుక్రవారం దాదాపు 8 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు దాటింది. గత పదేళ్లలో ఏప్రిల్ నెల చివరి వారంలో ఒకేసారి ఇన్ని కేంద్రాల్లో ఈస్థాయి ఎండలు చూడటం ఇదే తొలిసారి. 45 డిగ్రీలు దాటిన కరీంనగర్, ములుగు, నల్గొండ, జగిత్యాల, యాదాద్రి, వరంగల్, వనపర్తి జిల్లాలకు వాతావరణశాఖ అధికారులు రెడ్ వార్నింగ్ జారీ చేశారు. తెలంగాణలో మరో మూడు రోజులపాటు ఎండలు మండిపోనున్నాయి. వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. వీలయినంతవరకూ ఓఆర్ఎస్, చలువ చేసే ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

**ఏపీలోనూ మాడు పగులుతోంది..**

ఏపీలోనూ భానుడి ప్రతాపం రోజురోజుకూ పెరుగుతోంది. ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు కొనసాగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పులతో జనం అల్లాడిపోతున్నారు. ఇవాళ 58 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 148 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఏపీలోని 8 జిల్లాలోని 61 మండలాల్లో వాతావరణ శాఖ అలర్ట్ ప్రకటించింది.

**శ్రీకాకుళంలో తీవ్ర వడగాల్పులు**

ఇక నిన్న ఏపీలోని నంద్యాలజిల్లా చాగలమర్రిలో 45.9 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. తిరుపతిజిల్లా రేణిగుంటలో 45.7, కడపజిల్లా ఖాజీపేట, పార్వతీపురంమన్యం జిల్లా సాలూరులో 45.7, విజయనగరంజిల్లా గజపతినగరం, కర్నూలుజిల్లా కోడుమూరులో 44.8, అనంతపురంజిల్లా తాడిపత్రిలో 44.4, పల్నాడుజిల్లా మాచెర్లలో 44.2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని విపత్తుల సంస్థ అధికారులు సూచించారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## తెలంగాణను బ్రష్టు పట్టించి: కోట్లు కొల్లగొట్టారు : మంత్రి సురేఖ

**ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారం**

**ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు**

**మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, ఇన్చార్జి నర్సిరెడ్డిలతో కలిసి ఎంపీ అభ్యర్థి ప్రచారం..**

**తెలంగాణను బ్రష్టు పట్టించి: కోట్లు కొల్లగొట్టారు**

**కార్నర్ మీటింగ్ లో మంత్రివర్యులు కొండా సురేఖ**

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం సోమవారం గజ్వేల్ నియోజకవర్గం కొండపాకలో కోలాహలంగా మొదలైంది. రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, పార్లమెంట్ ఇంచార్జి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి నర్సిరెడ్డి, మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్, మాజీ పౌసింగ్ కార్పొరేషన్ భూ%శీ%రెడ్డి తదితరులకు కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు ఘన స్వాగతం పలికి, వారిని సత్కరించారు, అనంతరం కొండపాక సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో కలిసి ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, కొండపాక మాజీ సర్పంచ్ చిట్టి మాధురి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వాసవి లింగరావు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంక్ష, లీలావతి, మల్లిఖార్జున్, హరీఫ్, వెంకట్, ఆనంతుల నరేందర్, చిన్న శ్రీనివాస్, మహదేవ్, చిరంజీవి , ఎరుపుల మల్లెశం, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణను బ్రష్టు పట్టించి: కోట్లు కొల్లగొట్టారు : మంత్రి సురేఖ**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించి, కోట్ల రూపాయలు కొల్లగొట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంటు ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం కొండపాకలో కార్నర్ మీటింగ్ లో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. కెసిఆర్ కాలేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్ల వంటి ప్రాజెక్టులలో కోట్ల రూపాయల పర్సెంటేజీలు తీసుకుని, వారి అవసరాల నిమిత్తమే పనులు చేశారని విమర్శించారు. మాజీ సీఎం కెసిఆర్ బయట పనులు వ్యవహారం చక్క దిద్దితే, ఆయన కుమారుడు కేటీఆర్ షాడో సీఎంగా పనిచేశారని పేర్కొన్నారు. ఆయా పనుల ప్రస్తావనకు సంబంధించి వారిని ప్రశ్నిస్తే తప్పించుకునే వారన్నారు. మంచి జరిగితే ఇది మావల్లే సాధ్యమైందని, చెడు జరిగితే ఎదుటి వాళ్ల మీదకు నెట్టేలా రాజకీయం చేశారని విమర్శించారు. ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ నియోజకవర్గానికి విచ్చేసిన తనకు ఈ ప్రాంతాన్ని కెసిఆర్ ఏం అభివృద్ధి చేశాడో? కనిపించలేదన్నారు. కనీసం రోడ్లు కూడా సరిగా వేయించని కెసిఆర్ ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా పాలించాడో ? ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాలేశ్వరం చూస్తే కృంగిపోయింది, మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ అయింది, వాటిని చూసేందుకు వెళితే మాజీ సీఎం కేసీఆర్ అవహేళనగా మాట్లాడుతున్నారన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టును కరెక్టుగా డిజైన్ చేసి ఉంటే తెలంగాణ ప్రజలంతా సంతోషించే వారిని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆమె కోరారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## ఒక్కరు కాదు..ఇద్దరు! ఒక్క నియోజకవర్గానికి ఇద్దరు, ముగ్గురు ఎంపీలు

స్వాతంత్ర్యం అనంతరం ఎన్నికల్లో అమలు

ఒకే స్థానంలో ఒక జనరల్ ఎంపీ, ఒక రిజర్వేషన్ ఎంపీ

తొలి రెండు సార్వత్రిక ఎన్నికల్లో ఇదే తీరు..

1961 ఎన్నికల నుంచి మారిన తీరు

అప్పటి నుంచి ప్రస్తుత రిజర్వేషన్లు అమల్లోకి..

ఏదైనా నియోజకవర్గానికి ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా ఒక్కరే ఉంటారు. ఆ నియోజకవర్గం మొత్తానికి ఆ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తారు. కానీ ఒక లోక్?సభ స్థానానికి ఇద్దరు.. ముగ్గరు ఎంపీలు కూడా ఉంటారని ఎవరైనా అంటే.. వారికి పాలిటిక్స్ పై బొత్తిగా అవగాహన లేదనుకుంటారు. కానీ ఒకప్పుడు ఒక్క నియోజక వర్గానికి ఒకేసారి ఇద్దరు, ముగ్గురు ఎంపీలు కూడా ఉండేవారు. 1961లో రద్దయ్యే దాకా ఇది కొనసాగింది.

రిజర్వేషన్ లొల్లి..

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ పరిస్థితులు చాలా సంక్లిష్టంగా ఉండేవి. సామాజిక వర్గాల వారీ పరిస్థితులపై తీవ్ర చర్చ కొనసాగేది. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలను వారికే రిజర్వ్ చేయాలన్న డిమాండ్లు వచ్చాయి. అయితే అప్పటికే రాజకీయాల్లో ముందంజలో ఉన్న అగ్రవర్ణాలు మొదట్లో దీనికి ఒప్పుకోలేదు. దీంతో అలాంటి నియోజకవర్గాల్లో ఒక జనరల్ ఎంపీ, ఒక రిజర్వేషన్ ఎంపీ.. కలిపి ఇద్దరు ఎంపీలు ఉండేలా ఏర్పాటు చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ముగ్గురు ఎంపీలూ కూడా ఉండే పరిస్థితి ఏర్పడింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన తొలి రెండు సాధారణ ఎన్నికల్లో ఇది కొనసాగింది.

తొలి ఎన్నికల్లో

%మొట్టమొదటి ఎన్నికల సమయంలో లోక్సభలో 400 స్థానాలున్నాయి. వీటిలో 314 స్థానాలకు ఒక్క ఎంపీ ఉండగా, 86 నియోజకవర్గాలకు ఒక జనరల్, మరొక షెడ్యూల్ కులాల ప్రతినిధి చొప్పున ఇద్దరేసి ఎంపీలు ఎన్నికయ్యారు. ఇలా ఇద్దరు ఎంపీలున్న నియోజకవర్గాలు యూపీలో 17, నాటి మద్రాసు రాష్ట్రంలో 13, బిహార్లో 11, బాంబేలో 8 ఉన్నాయి. పశ్చిమబెంగాల్లోని నార్త్ బెంగాల్ నియోజకవర్గానికయితే ఏకంగా ముగ్గరు ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు!

1957లో.. సీట్ల పునరివభజన అనంతరం 1957 సార్వత్రిక ఎన్నికల్లో 494 లోక్సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో ఇద్దరు ఎంపీల స్థానాలు 57కు తగ్గాయి.

**రెండో ఎన్నికలో తగ్గిన సంఖ్య**

రెండో ఎన్నిక జరిగిన 1957లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు పార్లమెంటు స్థానాల సంఖ్య 400 నుండి 494కి పెరిగింది. 1957 నాటికి ద్విసభ్య ఎంపీల నియోజకవర్గాల సంఖ్య తగ్గింది. ఎందుకంటే 1952లో ద్విసభ్య నియోజకవర్గాల్లో కొన్ని సమస్యలు మొదలయ్యాయి. అందుకనే సమస్యలు తలెత్తిన నియోజకవర్గాలను సింగిల్ ఎంపీ నియోజకవర్గంగా మార్చారు. వీటిలో అత్యధికంగా ఉత్తరప్రదేశ్లో 18, ఆంధ్రప్రదేశ్ లో 8, బిహార్లో 8, పశ్చిమబెంగాల్లో 8, బాంబేలో 8, మద్రాసులో 7 స్థానాలకు ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు. ఆ ఐదేళ్ళ కాలంలో కూడా మరికొన్ని తలనొప్పులు ఎదురయ్యాయి. దాంతో ప్రభుత్వంలోని పెద్దలు, మేధావులు కూర్చుని మాట్లాడుకుని తర్వాత ఎన్నికల నుండి ఒక నియోజకవర్గానికి ఒక ఎంపీనే ఉండాలని నిర్ణయించారు. ద్విసభ ఎంపీల విధానాన్ని అప్పటికప్పుడే రద్దుచేశారు. అందుకనే 1961లో జరిగిన ఎన్నికల నుండి ఒక స్థానానికి ఒక ఎంపీ మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఏపీలోనూ

%1952, 1957లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని నియోజకవర్గాలకు ఇద్దరేసి ఎంపీలుండేవారు. రెండు సార్వత్రిక ఎన్నికల్లో కలిపి 11 నియోజకవర్గాలకు ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు. పార్వతీపురం, విశాఖపట్నం, కాకినాడు. రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు, నల్గొండ, మహబూబ్ నగర్, కరీంనగర్ ఎంపీ నియోజకవర్గాల్లో ఇద్దరేసి ఎంపీలుండేవారు. ఒకరు జనరల్ కోటలో ఎన్నికైతే మరొకరు రిజర్వుడు కోటాలో ఎన్నికయ్యేవారు. ఆరు నియోజకవర్గాలకు 1957లో మాత్రమే ఇద్దరేసి ఎంపీలుంటే విశాఖపట్నం, చిత్తూరు, కరీంనగర్, మహబూబ్ నగర్, నల్గొండలో 1952,



57లో కూడా ఇద్దరేసి ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు.

ఏ నియోజకవర్గాలు ?

పార్వతీపురంలో బీ సత్యనారాయణ జనరల్ ఎంపీగా ఉంటే డి. సురిర ఎస్టీ ఎంపీగా ఉన్నారు. 1952లో వైజా ఎంపీగా లంక సుందరం జనరల్ ఎంపీ అయితే జి మల్లుదొర రిజర్వుడు కేటగిరి ఎంపీగా ఉండేవారు. ఇక కాకినాడలో బీఎస్ మూర్తి జనరల్ ఎంపీ అయితే మొసలికంటి తిరుమలరావు రిజర్వుడు ఎంపీ రాజమండ్రి నియోజకవర్గంకు కానేటే మెహన్ రావు ఎన్ రెడ్డి నాయుడు ప్రాతినిధ్యం వహించారు. ఏలూరు స్థానంలో కొండ్రు. సుబ్బారావు, బీఎస్ మూర్తి ఇద్దరూ ఎంపీలుగా ఉండేవారు. ఒంగోలు సీటునుండి ఎం నానాలను పీ వెంకటరాఘవయ్య ఎంపీలుగా ఉండేవారు. నెల్లూరు స్థానంలో 1957లో బీ అంజనప్పు, ఆర్ఎల్ఎన్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. ఇక చిత్తూరులో 1952లో టీపీస్వీ రెడ్డి, ఎంపిజీ శివ ఎంపిలుగా ఉన్నారు. అలాగే 1957లో ఎంపి గంగాధర శివ, అనంతశయనం అయ్యంగార్ ప్రాతినిధ్యం వహించారు.

1952 ఎన్నికల్లో నల్గొండలో రావి నారాయణ రెడ్డి, సుంకం ఇచ్చాలు ప్రాతినిధ్యం వహించారు. 1957 ఎన్నికల్లో దేవులపల్లి వెంకటేశ్వరరావు డి రాజయ్య ఎంపీలుగా ఉండేవారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో 1952లో రామస్వామి, జనార్ధనరెడ్డి ఎంపిటయ్యారు. 1957లో జే రామేశ్వరరావు పి. రామస్వామి ఎంపీలుగా ఉండేవారు. రామస్వామి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇక కరీంనగర్ నుండి 1952లో బద్దం ఎల్లారెడ్డి, ఎంఆర్ కృష్ణ ప్రాతినిధ్యం వహించారు. 1957 ఎన్నికల్లో ఎంఆర్ కృష్ణ, ఎం శ్రీ రంగారావు ఎంపీలుగా ఉన్నారు. ఎంఆర్ కృష్ణ. రెండుసార్లు ఎంపీగా పనిచేశారు.

## తెలంగాణలో మోడీకి ఓట్లడిగే హక్కు లేదు

**విభజన హామీలను అమలుచేసింది లేదు..**

**దేవుని పేరుతో కాకుండా అభివృద్ధిపై ఓట్లడిగే దమ్ము బీజేపీకి ఉందా..?**

**ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఎల్బీనగర్:**

రాష్ట్రానికి వచ్చి ఓట్లు అడిగే అర్హత ప్రధాని మోడీకి లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హైదరాబాద్ వనస్థలిపురం రైతు బజార్ వద్ద, అల్వాల్ సర్కిల్ కైకుర్ వద్ద కార్నర్ మీటింగ్‌ల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మోడీ ఏ మొఖం పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణకు రావాల్సిన బయ్యారం ఉక్కు స్టీల్, రైల్వే కోచ్, ఐటీఐ ఆర్ కంపెనీ, పాలమూరు ఎత్తిపోతల పథకం ఎందుకు ఇవ్వలేదన్నారు. ఓబీసీ, ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం రద్దు చేస్తుందని, మోడీ రిజర్వేషన్లపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. బీజేపీ మతం, దేవుని పేరుతో ఓట్లు అడుగుతోందని, దమ్మంటే అభివృద్ధి పేరుతో ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. బీజేపీ పుట్టకముందే తెలంగాణలో శ్రీరామ నవమి జరుపుకున్నారని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్ర చేస్తూ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్టు తెలిపారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలు విస్తరింపచేస్తామన్నారు. మూసీ నదిని ఆధునీకరిస్తామని చెప్పారు. గతంలో మల్కాజిగిరి నుంచి తాను ఎంపీగా పోటీ చేసినప్పుడు ఎల్బీనగర్ ప్రజలు 29 వేల మెజార్టీని అందించారని గుర్తు చేశారు. సునీతా మహేందర్ రెడ్డికి 30 వేల మెజార్టీని ఇవ్వాలని కోరారు. గతంలో ఎల్బీనగర్‌లో బీజేపీ కార్పొరేటర్లను గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. మల్కాజిగిరికి ఈటల రాజేందర్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. సభల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పార్టీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కి గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు

## మూడు విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు..

హైదరాబాద్ :

దేశంలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. ఇవాళ దేశంలోని పలు ప్రధాన ఎయిర్‌పోర్ట్సకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఆయా విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సోమవారం ఉదయం రాజస్థాన్‌లోని జైపూర్, మహారాష్ట్రలోని నాగ్‌పూర్ , గోవా విమానాశ్రయాలకు ఈమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వెంటనే ఆయా విమానాశ్రయాల అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు బాంబ్ స్క్వాడ్, జాగిలాలతో ఆయా విమానాశ్రయాల్లో తనిఖీలు చేపట్టారు. అయితే, ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు కనిపించలేదని పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు బెదిరింపు మెయిల్స్ నేపథ్యంలో ఆయా విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఈమెయిల్ పంపిన వారి కోసం గాలిస్తున్నారు. అయితే, ఆయా విమానాశ్రయాల్లో విమాన సర్వీసులకు ఎలాంటి అంతరాయం కలగలేదని అధికారులు తెలిపారు. కాగా, దేశంలో ఇటీవలే వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ సహా చెన్నై, ముంబైలోని పలు పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. అంతేకాదు, పలు విమానాశ్రయాలకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఇలా దేశంలోని పలు పాఠశాలలు, ప్రముఖ సంస్థలకు ఒకదాని తర్వాత ఒకటి వరుస బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది.

### పిఠాపురంలో అన్నయ్య !

## తమ్ముడి కోసం చిరు ప్రచారం



తమ్ముడి కోసం అన్న అండగా నిలువనున్నాడు. రాజకీయాలకు దూరమైన మెగాస్టార్ చిరంజీవి తమ్ముడు పవన్ కల్యాణ్ కోసం ఎన్నికల ప్రచారంలోకి దిగనున్నారు. చిరంజీవితో పాటు మెగా ఫ్యామిలీ సినీ స్టార్లందరూ ప్రచారంలో పాల్గొననున్నారు. చిరంజీవి స్వయంగా వస్తుండటంతో పిఠాపురంలోని జనసైనికులు, కూటమి శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది. చిరంజీవి ప్రచారం కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. చిరంజీవి ప్రచారంలో పాల్గొంటే పవన్ కల్యాణ్ కు కలిసి వస్తుందని జనసైనికులు భావిస్తున్నారు.

పవన్ కల్యాణ్ జనసేన పార్టీ పెట్టిన తర్వాత రెండు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఈ పార్టీ నుంచి కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యేను గెలిపించుకో గలిగారు. ఆ ఎమ్మెల్యే కూడా జనసేనను వీడి వైఎస్ఆర్ సీపీలో చేరారు. ఈ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పిఠాపురం నియోజక వర్గం నుంచి పవన్ రంగంలోకి దిగారు. ఓటర్లు తనను నమ్మాలని, ఆ నమ్మకాని తాను నిలబెడుతానని చెబుతూ పిఠాపురంలోనే నివాసం ఉండేందుకు నిర్ణయించుకున్నారు. ఇటీవలె గృహ ప్రవేశం కూడా చేశారు. నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వారాహి సభల్లో పాల్గొంటూ, స్థానిక ఓటర్ల సమస్యలపైన దృష్టి పెట్టారు.

మెగా ఫ్యామిలీ నుంచి ఒక్కొరుగా ప్రచారంలోకి దిగుతున్నారు. టాలీవుడ్ను శాసిస్తున్న స్థారందరూ మెగా ఫ్యామిలోనే ఉన్నారు. బాబాయిని తప్పకుండా గెలిపించాలంటూ సినీ వరణ్ తేజ్ పిఠాపురంలో నిర్వహించిన రోడ్డు షోకి వేలాది జనం తరలి వచ్చారు. తమ్ముడి గెలుపు కోసం చిరంజీవి కూడా పిఠాపురంలో ప్రచారం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మే నెల 5వ తేదీన ప్రచారానికి వస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే చిరంజీవి నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల కాలేదు.

**గతంలో వంగ గీత కోసం ..**

పవన్ కల్యాణ్ పై పోటీకి దిగిన వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి వంగ గీత పట్టు వదలని విక్రమార్కురాలు. అయితే చిరంజీవి మంచి అనుబంధం ఉంది. గతంలో చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యంలో చేరిన ఆమె ఆ పార్టీ అభ్యర్థిగా పిఠాపురం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ ఎన్నికల్లో వంగ గీత గెలుపు కోసం ' చిరంజీవి పిఠాపురంలో ప్రచారం చేశారు. అయితే ఇదే వంగ గీతను పవన్ కల్యాణ్ కు ప్రత్యర్థిగా సీఎం జగన్ రంగంలోకి దింపారు. వంగ గీత రాజకీయంగా అనుభవం ఉన్న నాయకురాలు. పైగా ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఈ నేపథ్యంలో కాపు సామాజిక వర్గం ఓటర్లు ఎవరిని ఆదరిస్తారనేది స్థానికుల్లో చర్చగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో పవన్ కల్యాణ్‌ను గెలిపించుకోవడానికి కుటుంబ సభ్యులంతా ఏకతాటిపై నిలబడటం గమనార్హం. పార్టీలో ముఖ్య నాయకుడిగా ఉన్న నాగబాబు ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో ఉపాధి హామీ కూలీలను ఓటు అభ్యర్థించిన మాజీ ఎమ్మెల్యే మరియు జడ్పీ చైర్ పర్సన్

-ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కష్టాల పాలు అవుతున్నం ఆలోచించండి కారు గుర్తుకు ఓటువేసి డాక్టర్ సుధీర్ కుమార్ ను గెలిపించాలి.

-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి

చిత్తశుద్ధి లేని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

-జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి

ప్రజా గొంతుక న్యూస్: శాయంపేట 29/04/24



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక,మైలారం,పెద్దకోడెపాకహుస్సేన్ పల్లి గ్రామలలో ఉపాధి హామీ కూలీలను కలిసి మే13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వరంగల్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి డా.సుధీర్ కుమార్ గెలుపు కొరకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన భూపాలపల్లి మాజీ శాసన సభ సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ గ్యారెంటీలేని గారడీ మాటలతో

మాయచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజులు పూర్తి అయ్యే లోపు 6 గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయింది.కేసీఆర్ తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి,10 ఏండ్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి రైతులకు,వృద్ధులకు,మహిళలకు,అన్ని కుల వర్గాల అభివృద్ధికి, దేశంలో ఎక్కడ లేని విధంగా వైకుంఠ దామం, పల్లె ప్రకృతి వనాలు,గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికలు,24 గంటల కరెంట్, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు,అతి పెద్ద రాష్ట్ర సచివాలయం, అమరవీరుల స్థూపం,అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం,అన్ని జిల్లాల్లో కలెక్టర్,ఎస్పీ కార్యాలయాలు వంటి బృహత్తర కార్యక్రమాలు చేశారు.కానీ పని చేతకాని గుంపు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయడం మాని దేవుళ్ళ పైఒట్లు, కేసీఆర్ ని తిడుతూ కాలం గడుపుతుండు.ఒక్కసారి ఆలోచించండి కరువు తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారా. ప్రజల పక్షాన, ప్రజల కొరకు ప్రాణం ఇచ్చే బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తారా ఆలోచించాలని ప్రజలను అభ్యర్థించారు మన పక్షాన,తెలంగాణ హక్కుల కొరకు పార్లమెంట్ లో పోరాడాలి అంటే మన తరుపున వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా,ప్రజల తరపున బి ఆర్ ఎస్ పార్టీ ప్రతినిధిగా డా.సుధీర్ కుమార్ గారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు జరిగే కాంగ్రెస్ జన జాతర సభను విజయవంతం చేయాలి

-మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్

ప్రజాగొంతుక న్యూస్: శాయంపేట/29/04/24

శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల వెంకట్రాజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అధితిగా శాయంపేట మండల మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ ముఖ్య అధితిగా హాజరై మాట్లాడుతూ 30న అనగా రేపు జరుగబోయే జనజాతర సభకు ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రులు వస్తున్నారు,మే 13న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండి కడియం కావ్య గారికి అధిక మెజారిటీ పత్తిపాక గ్రామం నుండి ఇవ్వాలని కోరుకుంటూ జనజాతర సభను విజయవంతం చేయాలనీ పిలుపు నివ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో పత్తిపాక ఎంపీటీసీ గజ్జి ఐలయ్య గారు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కుల నరేష్ రెడ్డి ప్రభాకర్, తుడుం రవి,తుడుం మహేష్, లింగచారి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న బి ఆర్ ఎస్ పార్టీ





వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరినబి ఆర్ ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్.మంచిర్యాల జిల్లా సోమవారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో చెన్నూర్ మండలంలోని,దుగ్నపల్లి, సుందరశాల,ముత్కరావుపల్లి, పొక్కుర్,కొమ్మెర,గ్రామాల నుండి.పలువురు తెరాస, పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరడమైనదని అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్ద పెల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని మండలంలో కాంగ్రెస్కు ఓటు వేయాలని ప్రచారం చేసినారు

## ఆర్థిక సాయం అందించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజాగొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నాగార్జునసాగర్ నియోజకవర్గం

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,తిరుమలగిరి సాగర్ మండలం,సుంకిశాల తండా గ్రామ వాస్తవ్యులు అయినటువంటి గీతాంజలి కొన్ని రోజుల క్రితం ఆత్మహత్య చేసుకుందని విషయం తెలుసుకుని వారిని,వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వీరితో ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి %ౖ% మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,అబ్దుల్ కరీం,వెంకటేశ్వర్లు కెవిటి మరియు తదితరులు పాల్గొన్నారు....

## పలు వివాహాది శుభకార్యాములలో ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్/ నాగార్జునసాగర్ నియోజకవర్గం



నల్లగొండ జిల్లా.తిరుమలగిరి సాగర్ మండలం ధన్ సింగ్ తండాకి చెందిన యువ నాయకులు చి"మెగావత్ ముని నాయక్ – చైతన్య మరియు చి"సురేష్ – కీర్తి వివాహ వేడుకకు హాజరయ్యి వధూవరులను ఆశీర్వదించి తిరుమలగిరి సాగర్ మండలం శిల్గాపూర్ గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు కొర్రపిడత సైదులు–మహేశ్వరీ కుమారులు చి" చింటూ మరియు అఖిల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో

పాల్గొన్నఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ వారితో పాటు మన్నెం శ్రీను,ధన్ సింగ్ తండా ఎక్స్ సర్పంచ్ ధనావత్ దూప్ సింగ్,డీలర్ హనుమా నాయక్,ధనవత్ కమలాకర్ నాయక్, మాజీ వార్డు మెంబర్స్ లాల్ కిషన్,సైదానాయక్,మైనార్టీ నాయకులు గౌస్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, రావుల రాము, నరేష్, రామ్ సైదులు గంగుల అంజి యాదవ్,మోకారాల అనిల్, రేఖ సాగర్, జనార్ధన్,గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ.ఆధ్వర్యంలో ఐఐటి చుక్క రామయ్య

## మోడల్.ఇ ఎ పి సి ఈ టీ : నీట్. అవగాహన. పరీక్షలు

మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి అభినవ్

ప్రజా గొంతుక న్యూస్:



సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అల్ ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఈ. ఏ పి సి ఇ టీ %ౖ% నీట్.పరీక్ష–2024 ఐఐటి చుక్కరామయ్య గారి నేతృత్వంలో ప్రశ్నపత్రలు తయారు చేయించి గత 29సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ఈ పరీక్షల ద్వారా రాబోయే ఈ.ఎ పీ సి ఇ టీ లంటి పోటీ పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు జాతీయ పరీక్ష అయినా నెట్.లో అవగహన కల్పించెందుకే భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్ష ద్వారా రాబోయే నీట్ పరీక్షలకు ఉపయోగపడే విధంగా విద్యార్థులకు వైద్య విద్యలో కూడా ముందు దిశలో ఉండే విధంగా ఈ పరీక్ష ఉపయోగపడుతుందని జిల్లా వ్యాప్తంగా 120మంది విద్యార్థులు పాల్గొనడం గొప్ప విశేషం అని అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వారి మానసిక ధైర్యం పెంపొందించుతూ వారి సృజనాత్మకతను బయటకు తీసే విధంగా అనేక కార్యక్రమలు భారత విద్యార్థి ఫెడరేషన్–(ఎస్ఎఫ్ఐ)చేపడుతుందని వారు అన్నారు.దీనికి విద్యార్థులు,తల్లితండ్రులు ఉన్నత అధికారుల సైతం ప్రశంషాలు వస్తున్నాయి.అలాగే పరీక్ష నిర్వాహక సెంటర్ లకు ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీ ప్రత్యక ధన్యవాదలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బండి సత్యనారాయణ నస్పూర్ మండల కమిటీ సభ్యులు ప్రణయ్,ఆకాంక్ష తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే దాడులు చేస్తారా

అన్ని రాజకీయ పార్టీలు ఇలాంటి సంఘటనలు ఖండించాలి

భువనగిరి ఏప్రిల్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి



కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన లౌకిక విలువలు సాహిత్యం అనే సదస్సులో చొరబడి ఫాసిస్టు మూకలు అల్లరి సృష్టించి ప్రముఖ కవులు డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీ, మెర్సీ మార్గరెట్ మీద దాడి చేసి గాయపర్చడాన్ని ప్రజాస్వామికవాదులు మేధావులు విద్యార్థులు యువకులు గా ఖండించాలని సామాజిక కార్యకర్త సంగిశెట్టి.క్రిస్టఫర్ ఒక ప్రకటనలో ఖండించారు.

దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యబద్ధంగా.సాహిత్య సదస్సు జరుపుతుంటే, ఫాసిస్టు మూకలు దాడికి పాల్పడటం భావ ప్రకటనా స్వేచ్ఛ మీద దాడి చేయడమేమిటి అని ఆయన అన్నారు అంటే మనం భారత రాజ్యాంగంలో ఉన్నామా ఇలాంటి ఆరాచకాలు చూస్తుంటే మనది ప్రజాస్వామ్య దేశమేనా అనిపించక తప్పదు అని ఆయన అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామిక ఉద్యమాలకు కేంద్రమైన వరంగల్ గడ్డమీద కవుల మీద దాడి ప్రజాస్వామ్యానికి పొంచి వున్న ప్రమాదాన్ని స్పష్టం చేస్తున్నది. అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు ఈ దాడిని ఖండించాలని ప్రజాస్వామిక మేధావులు యువకులు అన్ని రాజకీయ పార్టీలు ఇలాంటి సంఘటనలను ఖండించాలని అన్నారు. భారతదేశం రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే అధికారం లేదా ప్రశ్నిస్తే దాడులు చేస్తారా ఇలాంటివి ఎంత మాత్రం మంచివి కావని ఇలాంటివి మానుకోవాలని ఆయన అన్నారు

## 138వ మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయండి.కల్లూరి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




చర్ల స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో .గుంజి మాల్యాద్రి ,ఎస్.కె ఖాజా అధ్యక్షతన ఏ ఐ టి యు సి అనుబంధ కార్మిక సంఘాల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్లకు ఆదానీ అంబానీలకు ఊడిగం చేస్తున్న నరేంద్ర మోడీని గద్దె దించడం కోసం కార్మిక చట్టాల పునరుద్ధరణకై బిజెపిని ఓడించాలనీ,138 వ.మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తుందని అన్నారు ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని 4.లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపిని ఓడించాల్సిందేనని అన్నారు దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని అన్నారు. ఆనాడు అమెరికా నగరంలో హే మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని 8.గంటల పని కోసం కదం తొక్కిన కార్మికులపై పెట్టుబడుదారులు వారి గుండాలు పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన వారి ఎర్రని రక్తంతో తడిచినదే మన ఎర్ర జెండా మే 1 అందుకే ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినదించిన రోజు గర్జించిన రోజు రక్తం ఏరులై పారుతున్న పోరాడి హక్కులు సాధించుకున్న రోజు ఈ మేడే.138 వ మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐజిల్లాసమితి సభ్యులు అడ్డగర్లతాతాజీ,శ్రీను,రాము,రాజు, చుక్కయ్య,నాగరాజు,ముత్తయ్య ,వీరమ్మ,సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

గంగారం ఏప్రిల్ 29 ( ప్రజా గొంతుక )



మే13న ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు వేయడం బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గంగారం ఎమ్మార్వో పోలింగ్ బూత్లకు పోలింగ్ స్లిప్లను అందించారు. పెద్దఎల్లపురం బిఎల్ఓ శ్రీను ఇంటికి వెళ్లి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ ఓటర్లకు అందించడం జరిగినది ఈ సందర్భంగా బి ఎల్ ఓ శ్రీను మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయాలన్నారు. దేశ భవిష్యత్తుకు ఓటు ఒక ఆయుధం లాంటిదని, మే13న జరిగే ఓటింగ్ను ప్రజాస్వామ్య పండుగగా భావించాలని చెప్పారు. ఎపిక్ కార్డు ఉంటే సరిపోదని, ఓటరు లిస్టులో పేరు ఉందో.. లేదో సరి చూసుకోవాలన్నారు.

# నేటి తరానికి భగవద్గీత చదవడం ఎంతో అవసరం













**-చిన్నతనంలోనే భగవద్గీతను చదివి జీవితంలో ఆచరించేందుకు సిద్ధపడాలి.**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం:

ఇందు జ్ఞాన వేదిక , త్రైత సిద్ధాంతం జనగామజిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో వాణి విద్యాలయం,రామకృష్ణ విద్యాలయం లోని విద్యార్థులకు త్రైత సిద్ధాంత భవద్గీత మరియు త్రైత శకం 46 తెలుగు క్యాలెండర్, ఆధ్యాత్మిక ఆవశ్యకతను గురించి తెలియజేస్తూ, ఆధ్యాత్మిక గ్రంథాలను, తెలుగు క్యాలెండర్ లను బచ్చన్నపేట మండల కేంద్రంలోని వాణి హై స్కూల్ యాజమాన్యం సుమలత, రామకృష్ణ హై స్కూల్ యాజమాన్యం ఊర్మిళ, ఎస్ ఐ సతీష్, కానిస్టేబుల్ రాజు, ఎండి పాషా, ఎమ్మార్వో. విశాలాక్షి, రాజు, ఎంపీడీవో రఘు రామ కృష్ణ, ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు జిల్లా సందీప్, గుర్రపు బాలరాజు, షబ్బీర్, నరేందర్ , జావిద్, అనిల్, జర్నలిస్ట్ చింతల మధు కృష్ణ లకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ మాట్లాడుతూ ఇతరుల పట్ల ద్వేషము కోపము అసూయ కలిగి నిరంతరం మోసాలు పాల్పడుతూ ఉన్నటువంటి నేటి కాలంలో భగవద్గీత చాలా అవసరమని దానివల్ల విద్యార్థులు స్థితప్రజ్ఞత నేర్చుకుంటారని భావోద్వేగాలను అదుపు చేసుకుంటూ సమాజంలో ధర్మంతో జీవించగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్, దేవరకొండ మల్లేష్ పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత అధికంగా ఉంది ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి. సీతక్క



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ఉదయం 9 గంటల నుంచే

భానుడు తనఉగ్ర రూపాన్ని చూపుతున్నాడు అని కూలీ పనులకు వెళ్ళే వారు త్వరగా పని ముగించుకుని ఇంటికి చేరుకోవాలని కోరారు ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలంతా మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

పెరగుతున్న ఉష్ణోగ్రతలు వృద్ధులు, చిన్న పిల్లలపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆవసరమైతెనే ఇండ్ల నుంచి బయటకు రావాలని లేక పోతే రావద్దని మంత్రి సూచించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి /షేక్ షాకీర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నాగార్జునసాగర్ నియోజకవర్గం

తిరుమలగిరి మండలం,సుంకిశాల తండా గ్రామ వాస్తవ్యులు అయినటువంటి శ్రీమతి %ం% శ్రీ పగిడిమర్రి సోములు -మల్లమ్మ కుమారుడు వెంకటేశ్వర్లు-నళినిల వివాహానికి హాజరయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ నియోజకవర్గం సేవా ప్రదాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డివీరితో పాటు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి, మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కలసాని చంద్రశేఖర్ యాదవ్, అబ్దుల్ కరీం,కెవిటి వెంకటేశ్వర్లు,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, రమేష్ చారి, గజ్జల శివానంద రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు...

## రేపు రేగొండ లో జరిగే కాంగ్రెస్ జన జాతర సభకు భారీగా తరలి వెళ్ళి విజయవంతం చేయాలి

**-మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్**

ప్రజాగొంతుక

న్యూస్: శాయంపేట/29/04/24



శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల వెంకట్రాజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అధితిగా శాయంపేట మండల మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ ముఖ్య అధితిగా హాజరై మాట్లాడుతూ 30న అనగా రేపు రేగొండలో జరుగబోయే జనజాతర సభకు ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రులు వస్తున్నారు,మే 13న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండి కడియం కావ్య గారికి అధిక మెజారిటీ పత్తిపాక గ్రామం నుండి ఇవ్వాలని కోరుకుంటూ జనజాతర సభను విజయవంతం చేయాలనీ పిలుపు నివ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో పత్తిపాక ఎంపీటీసీ గజ్జి ఐలయ్య గారు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కుల నరేష్ రెడ్డి ప్రభాకర్, తుడుం రవి,తుడుం మహేష్, లింగచారి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరిక



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి

రాయికల్ పట్టణానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ ఆడెపు లక్ష్మీనారాయణ,బిఆర్ఎస్ నాయకులు బైరి రాజేందర్,ముక్కెర శ్రీనివాస్, ప్రసాద్,ఏళ్లేశ్,నారాయణ,సుంకే వంశీ,ఆకు రాజేందర్,అతిక్,మచ్చ రాజేశం,మోర నరేష్, 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డీ మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో సమష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,దివాకర్ రెడ్డి , బాపురపు నరసయ్య,కటకం రాజేశం,రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో హీరో విక్టరీ వెంకటేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పార్లమెంట్ ఎన్నికల్లో వెంకటేష్ ప్రచారం చేయడం దాదాపు ఖరారైంది. ఆయన ఆంధ్రతో పాటు, తెలంగాణలో కూడా ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి రెడీ అవుతున్నారు. అయితే రెండు వేర్వేరు పార్టీలకు ఆయన తన మద్దతు తెలపడం ఇక్కడ విశేషం. ఖమ్మం లోక్ సభ నియోజకవర్గం ఎంపీ బరిలో కాంగ్రెస్ నుంచి రామసహాయం రఘురామిరెడ్డి పోటీలో నిలబడ్డారు. వెంకటేష్ పెద్ద కుమార్తె ఆశ్రితకు రామసహాయం రఘురామిరెడ్డి స్వయానా మామ. ఆయన అబ్బాయి వినాయక్ రెడ్డిని వెంకటేష్ కుమార్తె పెళ్లి చేసుకున్నారు. వియ్యంకుడి కోసం ఖమ్మం లోక్ సభ పరిధిలో వెంకటేష్ ప్రచారం చేయడానికి రెడీ అయ్యారు. ఇక అదేవిధంగా ఏపీలో కూడా వెంకటేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి అభ్యర్థిగా కామినేని శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ నుంచి ఆయన పోటీ చేస్తున్నారు. వెంకటేష్ భార్య నీరజకు కామినేని శ్రీనివాస్ స్వయానా మేనమామ. అందుకోసం ఆయన తరఫున ప్రచారం చేయడానికి వెంకటేష్ ముందుకొచ్చారు. తెలంగాణాలోని ఖమ్మంలో వియ్యంకుడు రామసహాయం రఘురామి రెడ్డికి మద్దతుగాలి ఏపీలోని కైకలూరులో భార్య మేనమామ కామినేని శ్రీనివాస్ కోసం వెంకటేష్ ప్రచారం చేయనున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేయనున్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ దిగజారి మాట్లాడుతున్నారు

## - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాజీ సీఎం కేసీఆర్‌పై ఫైర్ అయ్యారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ హయాంలోనే కరెంట్ కష్టాలు మొదలయ్యాయని..పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం దిగజారి మాట్లాడుతన్నారని..అయన ఫైర్ అయ్యారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని.. అప్పుల నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకొచ్చి, అన్ని వర్గాల ప్రజలకు వనరులు, సంపద దక్కడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీలు మాత్రం తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఫైర్ అయ్యారు. కాగా పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించి సత్తా చాటాలని బీఆర్ఎస్ చూస్తుంది. ఈ క్రమంలోనే మాజీ సీఎం కేసీఆర్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో బస్సు యాత్రను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకున్న కేసీఆర్ విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ముఖ్యంగా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని.. సాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కరెంట్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేసీఆర్ విమర్శింస్తున్నారు. దీనిపై స్పందించిన అయన తనదైన శైలిలో బీఆర్ఎస్ విమర్శలకు కౌంటర్ అటాక్ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ వి కల్లబొల్లి మాటలు అని 9 ఏళ్ల పాలనలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో అభివృద్ధి శూన్యం అని అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్ల వంటి ప్రాజెక్టులలో కోట్ల రూపాయల పర్సెంటేజీలు తీసుకుని, వారి అవసరాల నిమిత్తమే పనులు చేశారని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ బయట పనులు వ్యవహారం చక్క దిద్దితే, ఆయన కుమారుడు కేటీఆర్ షాడో సీఎంగా పనిచేశారని పేర్కొన్నారు.

ఆయా పనుల ప్రస్తావనకు సంబంధించి వారిని ప్రశ్నిస్తే తప్పించుకునే వారన్నారు. మంచి జరిగితే ఇది మావల్లే సాధ్యమైందని, చెడు జరిగితే ఎదుటి వాళ్ల మీదకు నెట్టేలా రాజకీయం చేశారని విమర్శించారు. కాళేశ్వరం చూస్తే కృంగిపోయింది, మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ అయింది, వాటిని చూసి ఎందుకు పెడితే మాజీ సీఎం కేసీఆర్ అవహేళన గా మాట్లాడుతున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కరెక్ట్ గా డిజైన్ చేసి ఉంటే తెలంగాణ ప్రజలంతా సంతోషించే వారిని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆమె కోరారు. డా మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీపీ అరుణ, నాయకులు గిరివర్ధన్ గౌడ్, కాశన్న యాదవ్, సుధాకర్ గౌడ్, సంపంగి రమేష్, హ్యాంక్య నాయక్, మైలారం మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, విష్ణు,దశరథం, గంట్ల సునీల్, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన ఎంపీ వెంకటేష్ నేత



ప్రజా గొంతుక న్యూస్ :

్యల జిల్లా సోమవారం పెద్దపెల్లి ఎంపీ వెంకటేష్ నేత హైదరాబాదులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరినారు వారితోపాటు మాజీ మంత్రి ఈ పెద్దిరెడ్డి పార్టీలో చేరినారు వీరికి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించినారు ఫిబ్రవరిలోనే టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చినారు ఆ పార్టీలోటికెట్ ఆశించి భంగపడ్డ వెంకటేష్ నేత మళ్లీ అసంతృప్తితోనే పార్టీ మారినారని నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు వేర్రబెల్లి రఘునాథ్ పాల్గొన్నారు

## ఇంటి ఇంటి ప్రచారం తో ముందున్న కాంగ్రెస్..!



**రంజిత్ రెడ్డి గెలుపు – అభివృద్ధికి మలుపు**

**జలపల్లి నరేందర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు "**

**శంషాబాద్ లో "హస్తం" ప్రచార హవా**

ప్రజా గొంతుక /ఏప్రిల్ 29(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల కదన రంగంలో కాంగ్రెస్ ప్రచారతో గర్జించిన కాంగ్రెస్ . అధికార పార్టీ హెూదాలో రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గలో శంషాబాద్ మున్సిపాలిటీ లోని కేంద్రంలోని 6వ వార్డు,7వార్డు 8వార్డు ల లో

భారీ ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జలపల్లి నరేందర్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు హాజరయ్యారు. అదేవిధంగ శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ ముదిరాజ్ నేతృత్వంలో జరిగిన ప్రచార ప్రారంభోత్సవ కార్యక్రమానికి తదితరులు హాజరయ్యారు.. శంషాబాద్ మున్సిపాలిటీ ల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. రంజిత్ రెడ్డి గెలుపుతో పార్లమెంటు అభివృద్ధి మలుపు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు కలిసి ఆయా మునిసిపల్ వార్డు ల్లో భారీ ఎత్తున ప్రచారం చేపట్టి ప్రజలను కాంగ్రెస్ వైపు తిప్పుకోవడానికి చైతన్యవంతం చేశారు.

భారీ మెజార్టీ సాధిస్తాం. బొబ్బిలి చంద్ర శేఖర్న్

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందని శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొబ్బిలి చంద్రశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## కొత్తలూరు గ్రామం విద్యార్థినికి రాష్ట్రస్థాయి ర్యాంకు

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నాగార్జునసాగర్



నియోజకవర్గం/పెద్దవూర మండలం నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలోని కొత్తలూరు గ్రామానికి చెందిన విద్యార్థిని ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించింది గ్రామానికి చెందిన రైతు ఐతగొని శ్రీనివాస్ లక్ష్మి దంపతుల కుమార్తె మేఘన హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం (ఎంపీసీ )విభాగం చదువుతున్నది ఇటీవల ప్రకటించిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 470 మార్కులకు 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి రెండో ర్యాంకును కైవసం చేసుకున్నది ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# పాల్గొననున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి ఏప్రిల్ 29



నేడు వలిగొండలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్ద ఎత్తున రోడ్ షో ఉంటున్నదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్షోన్ విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు సోమవారం వలిగొండ మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ విజయవంతం చేయడానికి అలాగే ఎంపీ ఎన్నికల్లో వలిగొండ మండలం నుండి అధిక మెజార్టీని తీసుకురావడానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఆయన అన్నారు పార్లమెంటు ఎన్నికల్లో 16 ఎంపీ సీట్లు గెలిచి సోనియా గాంధీకి గిఫ్ట్ ఇవ్వాలని రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన కర్తవ్యం అని అందుకోసం ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని అన్నారు ఈ సమావేశంలో ఎంపీపీ నూతి రమేష్ సీనియర్ నాయకులు చిట్టేడీ.జనార్దన్ రెడ్డి. పాశం సత్తిరెడ్డి బోళ్ల శ్రీనివాస్. బత్తిని లింగయ్య యుగంధర్ రెడ్డి గరిసె రవి. కాసుల వెంకన్న.కుందారపు కొమురయ్య. గుర్రం లక్ష్మారెడ్డి సహదేవ్ బద్దం సంజీవరెడ్డి. చిలుగురి సత్తిరెడ్డి..బాల శంకర్.తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంక్ వారిపై చర్యలు తీసుకోవాలి





ప్రజాసంఘాలు డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 29

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ కేంద్రంలోని ఓ పెట్రోల్ బంక్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంది అని పెట్రోల్ బంకు ఆవరణలో కనీసం మూత్రశాలలు మైంటైన్ చేయడం లేదు. బాత్రూములు కట్టినప్పటికీ నిత్యం తాళాలు వేస్తూ వాహన వినియోగదారులు ఇబ్బందులు పెడుతున్న యాజమాన్యం పెట్రోల్ డీజిల్ వాహనాల్లో పోయించుకోవడానికి వచ్చిన వినియోగదారులు అత్యవసరంగా మూత్రశాలలో మరుగుదొడ్లు ఉపయోగించుకుందాం అంటే పాత మూత్రశాలలో మరియు మరుగుదొడ్లు పూర్తిగా పనిచేయడం లేదు నూతనంగా నిర్మించిన మూత్రశాలలో మరియు మరుగుదొడ్లు ఎల్లప్పుడూ తాళాలకే పరిమితం చేస్తున్నారు వాష్ రూమ్ వెళ్లాలి అనుకున్న వినియోగదారులు వాష్ రూమ్ కి వెళ్ళాలి అని అడిగితే బంకు యజమానికి ఫోన్ చేసి తాళాలు తీసుకోవాలని పెట్రోల్ బంకులో పనిచేస్తున్న సిబ్బంది చెప్తున్నారు. దీనివలన వినియోగదారులకు అందులో ముఖ్యంగా మహిళలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది ఈరోజు పెట్రోల్ బంకు వచ్చిన వినియోగదారులకు అదే సమస్య తలెత్తింది ఇట్టి విషయంపై జిల్లా అధికారులకు సమాచారం ఇద్దాం అనుకుంటే ఫోన్లో స్పందించడం లేదు. అదేవిధంగా రోజువారి పెట్రోల్ డీజిల్ ధరల పట్టిక ఏర్పాటు చేయకుండా ఫిబ్రవరి మాసంలో ఏర్పాటుచేసిన ధరల పట్టిక ఇప్పటివరకు అదే కొనసాగుతుంది. మంచినీటి కోసం పురాతనమైన ఫ్రిజ్ ను ఉపయోగిస్తూ వినియోగదారులను అనారోగ్యానికి గురి చేస్తున్నారు మరియు ఈ పెట్రోల్ బంకు దొంగ ఇసుక ట్రాక్టర్లకు దొంగ బియ్యం తరలించే వాహనాలకు అడ్డాగా మారిందని అన్నారు. మంచినీటి వసతులు అందుబాటులో ఉంచుతూ వినియోగదారుల కోసం మూత్రశాలలు మరుగుదొడ్లు ఆపదవేల ఫోన్ సదుపాయం టైర్లలో గాలి ఉచితంగా నింపడం ఫిర్యాదుల పెట్టె ఫస్ట్ ఎయిడ్ కిట్టు వినియోగదారులు పెట్రోలు డీజిల్ నాణ్యత తెలుసుకునేందుకు బోర్డు ఏర్పాటు చేయవలసి ఉండగా వాటిని పెట్టకుండా వినియోగదారులను మోసం చేస్తున్నారు. వీటిలో ఏ సౌకర్యం లేదా అని బంకు యజమానులు మరియు ఇక్కడ ఉన్నటువంటి మేనేజర్ ను అడుగుతే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం కాకుండా ఏదైనా పర్మిషన్ ఉంటే చూపియండి అని అంటే మా దగ్గర ఏమీ ఉండవు ఎందుకు చూపిస్తామని మేనేజర్ గారు చెప్పడం విడ్డూరంగా ఉంది అని అన్నారు.చమరు మార్కెట్ సంస్థకు ఫిర్యాదు చేస్తామని డీలర్ కి ఫోన్ చేస్తే తమకు సంబంధం లేనట్టుగా సమాధానం ఇవ్వడంలోనే ఈ బంకులోని లోపాలు కనబడుతున్నాయని అన్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ గారికి ఫోన్లో ఫిర్యాదు చేయడం జరిగింది జరిగిందని అన్నారు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులు బంకుపై తనిఖీలు నిర్వహించి ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను హెచ్చరించారు లేనియెడల వాహన వినియోగదారులను కూడగట్టుకుని సంబంధిత అధికారి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొల్లపెంకల సురేష్ (సూర్యుడు) పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంటు స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి.

-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు.

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మే 2న ఎస్ఆర్ గార్డెన్ లో జరిగే ఖమ్మం పార్లమెంటు స్థాయి జనరల్ బాడీ సమావేశానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ పాత్ర, విధివిధానాల, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, డిప్యూటీ సిఎం, ఆర్థిక, విద్యుత్ శాఖమాత్యులు మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ, సమాచార, పౌర సంబంధాశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తదితరులు పాల్గొనమన్నట్లు తెలిపారు ఈ జనరల్ బాడీ సమావేశానికి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, అకెన పవన్, మండల నాయకులు బుర్రి నాగేశ్వరరావు, గుడిన కృష్ణ యంగల పెద్ద రమేష్. బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, జోళ్ల ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గ్గాల ప్రజలు బీజేపీ వైపు

### -పాశం భాస్కర్

భువనగిరి ఏప్రిల్ 29 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి



భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ మరియు బూత్ అధ్యక్షులు కాలే పరమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం. 2 వ విడత ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలం నాతల్లగూడెం గ్రామంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ విచ్చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలిసి వారితో మాట్లాడడం జరిగింది, గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధి సంక్షేమ ఫలాలు కేంద్రం నుండి వస్తుందని వారికి తెలియజేసారు, ఈ సందర్భంగా వారు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారిని కోరడం జరిగింది అదేవిధంగా నాతల్ల గూడెం గ్రామంలోని చెరువును మరియు మూసి కాల్వను వారు సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు %జచీ% రెడ్డి ,స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి,అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ , దంతూరి సత్తయ్య ,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ మైసొల్ల మచ్చగిరి,కిసాన్ మోర్చా జిల్లా సెక్రెటరీ కందుల తానీషా గౌడ్,మారోజు అనిల్ కుమార్, లోడే లింగ స్వామి, దయ్యాల వెంకటేష్, దోగిపర్తి సంతోష్ , వట్టిపల్లి సం.తోష్,గంగధారీ దయాకర్, మైసొల్ల చిన్న మచ్చగిరి, మందుల నాగరాజు, గంగపురం నరేష్, అప్పిశెట్టి సంతోష్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి,%దీజేవీ% మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డి,%దీజేవీ% జిల్లా నాయకులు రెగురి అమరేందర్,బంగమట్ల మహేష్, దంతూరి అరుణ్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి హామీలిచ్చి అధికారంలోకి వచ్చింది

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండల పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటుచేయడం జరిగినది. ఈ సమావేశనికి మునుగోడు నీయోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరియు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం హాజరైనారు. ఆయన నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గ్రామలలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ చేసినటువంటి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు, మహిళలకు, యువకులకు,వృద్ధులకు ఉచిత కల్లబొల్లి హామీలిచ్చి ఆదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత చేతులెత్తెసిన వైనాన్ని ప్రజలకు వివరించి ప్రతి ఒక ఓటరుని చైతన్యపరిచి బిఆర్ఎస్ పార్టీకి అత్యదికంగా ఓట్లు వేయించి భువనగిరి ఎంపి సీటు గెలిపించుకోని కేసీఆర్ కు కానుక ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్క కార్యకార్య అంకితబావముతో పనిచేయాలని అన్నారు. కొంతమంది నాయకులు స్వార్ధముతో సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారినా,కార్యకర్తలే పార్టీకి అండఅని,కార్యకర్తలే నాయకులు అవుతారని,ప్రజా ప్రతినిదులు అవుతారని అన్నారు. పార్టీ అందరికి అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ చింతలదామోదర్ రెడ్డి,మండల పార్టీ ఆద్యక్షులు గిర్కటినిరంజన్ గౌడ్,మాజీ జెడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి,కొత్తపర్వతాలు యాదవ్,మున్సిపల్ మండల ప్రదాన కార్యదర్శిలు గుండెబోయిన వెంకటేశ యాదవ్,డిల్లిమాధవరెడ్డి,అల్మాసిపేట క్రిష్ణ,ఉపాద్యక్షులు చిన్నం బాల్ రాజు,యాట యోగానందం, మాజీ సర్పంచ్ లు ఏలువర్తి యాదగిరి, మల్లేశంగౌడ్,రామిరెడ్డి, రమేశ బాబు,మహేశ్,నరేశ్,శివ, ఆకాశ్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు



# రామకృష్ణాపూర్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి సతీమణి గీత దేవి ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించినారు ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి నామాసు శ్రీనివాస్ భార్య నామాసు గీతా దేవి పాల్గొని పట్టణంలోని వ్యాపారస్తులకి బిజెపి పార్టీని గెలిపించాలని కేంద్రంలో మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి దేశానికి మోడీ సేవలు ఎంతో అవసరం ఉన్నాయని దేశం అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకి విన్నవించుకున్నారు పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా బిజెపి నుండి పోటీ చేస్తున్న నామా శ్రీనివాసుని గెలిపించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జోల శ్రీదేవి. మంచిర్యాల జిల్లా ఎన్నికల ఇన్చార్జి సోమారపు లావణ్య. మహిళా మోర్చాజిల్లా ఉపాధ్యక్షురాలు వేముల సరస్వతి. మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు పాకాల శ్రీలత. మహిళా జిల్లా కార్యవర్గ సభ్యురాలు వైద్య ధనలక్ష్మి. రమాదేవి .శారద. పద్మబిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్‌కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు ఆర్మూల పోశంపట్టణ ఇన్చార్జి రెడ్డ మోహన్

బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మాస్ సత్యనారాయణ వైద్యశ్రీనివాస్ . జి రెడ్డి కలదర్ రెడ్డి .ముద్దసాని శ్రీనివాస్ సంతోషం నాయక్. కుమ్మరి మల్లన్న. భద్రి సతీష్. రామ్ టైం కి ఉషన్న. ముస్తాల ఎల్లేష్. కుమ్మరి రామ కిషోర్. వరుమడి లక్ష్మణ్ మామిడాల రాజయ్య. ఉర్సు నరసయ్య. గాజంగి సంతోష్. ఇదినూరు రంజిత్. బద్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పోరాట యోధురాలు అరుణమ్మను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

కేశంపేట్ మండలంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి అరుణమ్మ గెలుపు కోసం ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో భాగంగా ఆల్వాల్, కొత్తపేట్, సంతాపూర్, చౌలపల్లి, బోధనంపల్లి పలు గ్రామాల్లో పర్యటించి ఉదృతంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా
పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. మన షాద్ నగర్ నియోజకవర్గం నుండి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరుణమ్మకి భారీ మెజారిటీ ఇద్దామని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయక అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. ఇంకోసారి ప్రజలు మోసపోకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మన భవిష్యత్తు, మన పిల్లల దేశ భవిష్యత్తు బాగుండాలంటే కేంద్రంలో మరో సారి మన నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి కావాలని అన్నారు. పోరాట యోధురాలు మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి అరుణమ్మని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈయొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ప్రజల్లో విశ్వాసం కల్పించేందుకే పోలీసు కవాతు.

## ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన షాద్ నగర్ పోలీసులు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:



ప్రజల్లో విశ్వాసం కల్పించడమే లక్ష్యంగా పోలీసు ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామని ఏసీపి రంగాస్వామి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో షాద్ నగర్ పట్టణంలో సీఐ ప్రతాప్ లింగం ఆధ్వర్యంలో పట్టణంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ వార్డులలో ఈ మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ఎన్నికలు ఏవైన ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీసు శాఖ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తుందని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతోపాటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసు శాఖ లక్ష్యంగా ఇలాంటి ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఎఫ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ లో 14 15 వార్డుల కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



ప్రజా గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా రామకృష్ణపూర్ పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ ను పట్టణంలోని 14 15 వార్డులలో ఇంటింటి ప్రచారం చేసినారురాష్ట్రంలో. కాంగ్రెస్ ప్రభుత్వము అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన ఎన్నికల హామీలను వివరిస్తూ స్వర్గీయ వెంకటస్వామి వినోద్ వివేక్ పెద్దపెల్లి పార్లమెంట్లో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ వారి వారసుడు. గడ్డ%శీ% వంశీకృష్ణ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారుఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ ప్రెసిడెంట్ పల్లె రాజు. టీపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ,సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, కనకం వెంకటేశ్వర్లు,ఆకుల రాజయ్య, సంఘ బుచ్చయ్య,బింగి శివ కిరణ్,ఎర్రబెల్లి రాజేష్, కొక్కుల సతీష్ ,మోకానపల్లి రామకృష్ణా ,అష్ఫల్ లాడెన్, పలిగిరి కనకరాజు,పూల్లూరి కళ్యాణ్, ఉప్పులపు సురేష్, సంగ రవి, దాసరపు సత్యపాల్ ,రాం సాయి, నల్లూరి రాజు కుర్మా సురేందర్,వేల్పుల సత్యం ,ఆకుల వెంకటస్వామి,బైరా మల్లేష్, కుర్మా దేవేందర్ , వేల్పుల మల్లేష్ ,మునుపోజు భాస్కర్ , పెగడపల్లి వసంత్ ,పోగుల లచ్చయ్య, గోళ్ల మల్లేష్,కుమ్మరి రవి ,మినుముల రాజేశం, లంక రాజేష్ , మహిళ నాయకురాళ్లు పుష్ప , శారద ,దీపా , సునీత,సృజన ,కమల, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి

రాయికల్ మండలం అల్లీపూర్ అయోధ్య గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి - లక్ష్మణ్

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్..

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను 100% నెరవేర్చగల పార్టీ కాంగ్రెస్ పార్టీని ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయల కూలీ పెంచి ఎండాకాలంలో అదనంగా 50 రూపాయలు ఇచ్చేందుకు మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని అన్నారు

ఇప్పటి వరకే ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రభుత్వము ఏర్పడిన మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలుపరిచి మహిళా సంక్షేమంకే పెద్ద పీట వేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు అలాగే రానున్న రోజుల్లో ఇండ్లు లేని నిరుపేదలందరికీ ప్రత్యేకంగా ఇందిరమ్మ గృహ నిర్మాణం అలాగే ఐదు లక్షల రుణ సదుపాయం కల్పించడంలో జీవన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు ఉండే విధంగా చేస్తారని దానికి మాది గ్యారెంటీ అని అన్నారు

బీడీ కార్మికుల కొరకు ప్రత్యేకంగా జగిత్యాలలో పిఎఫ్ ఆఫీస్ అలాగే ఆసుపత్రిని నిర్మిస్తానని జగిత్యాల జిల్లా కేంద్రంలో %ూూూాూా=ు% ఆఫీస్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపుతానని అన్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని రాబోవు రోజుల్లో కచ్చితంగా హామీలను నెరవేర్చే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చేతి గుర్తుపై ఓటు వేసి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో మీరు గెలిపిస్తారని ఆశిస్తున్నామన్నారు.

# ఎన్నికల ప్రచారం లో రామసహాయం రఘురాం రెడ్డి



ప్రజా గొంతుక ఏప్రిల్ 29 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండల కేంద్రంలో సిపిఐ సిపిఎం తెలుగుదేశం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన ములకలపల్లి మండలంలో జరిగి పార్లమెంట్ ఎలక్షన్స్ సన్నాహక సమావేశం. ఈ సమావేశంలో ములకలపల్లి మండల వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల మధ్య ప్రచార కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి,అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో

మాజీ డి సి సి బి చైర్మన్మువ్వా విజయబాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు మద్దినేని బేబీస్వర్ణకుమారి,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు,మిత్రపక్ష పార్టీల నాయకులు,వారి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ విజయం పక్క..

## పార్లమెంట్ లో వంశన్న గొంతు పక్క..

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ ఇస్తున్నాం, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కు మద్దత్తు ఉంది అన్నారు.. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి వంశన్న గెలుపు ఎవరు ఆపలేరు అన్నారు. అలాగే ఏ గ్రామానికి వెళ్లిన మా ఓటు కాంగ్రెస్ పార్టీకే అంటు ప్రజలంతా కాంగ్రెస్ కె జై కొడుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల వాహన తనిఖీలో పట్టుబడ్డ నగదు



వలిగొండ ఏప్రిల్ 29 ప్రజా గొంతుక.ప్రతినిధి

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా పోలీసుల వాహన తనిఖీలో భాగంగా వలిగొండ పోలీసులు తొర్రూర్ క్రాస్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా చిత్తాపురం గ్రామానికి చెందిన ఏనుగు నరేందర్ రెడ్డి బండిని ఆపి తనిఖీ చేయగా అందులో 2.80.000 రెండు లక్షల 80 వేల రూపాయలు.ఉన్నట్లు గ్రహించి అట్టి డబ్బులు ఉన్నతాధికారులకు సమాచారం అందించి తదుపరి చర్యల కోసం రెవెన్యూ శాఖకు అందజేసినట్లు వలిగొండ ఎస్సై డి మహేందర్ తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి
కాసాని జ్ఞానేశ్వర్ ను మెజారిటీతో గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం పీవీఆర్ గార్డెన్ లో రాబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించినారు.ఎంపిగా చేవెళ్ల గడ్డమీద బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అధిక మెజారిటీతో గెలిపించి గులాబీ జెండాను ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన ద్వారానే బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు,నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం కెసిఆర్ కే దక్కిందని పేర్కొన్నారు.ఆయన పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని కొనియాడారు.త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల గడ్డమీద అధిక మెజారిటీతో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించి, గులాబీ జెండాను ఎగురవేయడానికి బారాస కార్యకర్తలు ఒక సైనికులుగా పని చేయాలనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్రావు, రాష్ట్ర యువ నాయకులు అనిల్ రెడ్డి,చౌడపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి రాందాస్,మాజీ ఎంపీపీ రాజప్ప,వైస్ చైర్మన్ నాగరాజ్, శంకర్ నాయక్,ఏఎంసి మాజీ చైర్మన్ నర్సింలు,మాజీ ఎంపిటిసి కృష్ణయ్య గౌడ్,మాజీ సర్పంచ్ పాండు,మాజీ సర్పంచ్ మొగులయ్య,మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్,మండల మాజీ ప్రధాన కార్యదర్శి పెద్ద నర్సిములు,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య,బారాస పార్టీ మండల ముఖ్య కార్యకర్తలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.









## మే 4.న.మంచిర్యాలలో కెసిఆర్ రోడ్ షో విజయవంతం చేద్దాం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణ సోమవారం బీఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పట్టణంలోని %జీ%. రవీందర్ నివాసంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించినారు పెద్దపల్లి.బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పర్యటనకు సంబంధించిన వివరాలను నాయకులకు వివరించారు. మే 4వ తేదీన మంచిర్యాల పట్టణంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో విజయవంతం కొరకై నాయకులతో చర్చించినారు ఈ కార్యక్రమంలో మందమారి పట్టణ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటి 15 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 6 లక్షలకు పైగా విడుదల.......

- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 15 లక్షల 91 వేల 792 రూపాయలను జప్తు చేసి, వీటిలో కోటి 6 లక్షల 85 వేల 42 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 14 లక్షల 33 వేల 550 రూపాయలు సీజ్ చేయగా ఆధారాలను పరిశీలించి 5 లక్షల 83 వేల 800 రూపాయలను విడుదల చేశామని, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 10 లక్షల 5 వేల 500 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని అన్నారు .

ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 66 వేల 710 రూపాయలు నగదు, 28 వేల 600 రూపాయల విలువ గల 80 చీరలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు పరిశీలించి 25 లక్షల 9 వేల 710 రూపాయలు, 80 చీరలను విడుదల చేశామని తెలిపారు.

చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 40 లక్షల 96 వేల 772 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 58 వేల 230 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలు పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 15 లక్షల 91 వేల 792 రూపాయలలో సరైన



ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 6 లక్షల 85 వేల 42 రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 9 లక్షల 6 వేల 754 రూపాయలు విడుదల చేయలేదనిముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వేముల ప్రతాప్ ను పరామర్శించిన...తుమ్మల యుగంధర్



ప్రజా గొంతుక ఏప్రిల్ 29 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

అశ్వరావుపేట మండలంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు వేళ్ళు విరిగి కొత్తగూడెంలో చికిత్స పొంది తన నివాసంలో విశ్రాంతిలో ఉంటున్న కాంగ్రెస్ మండల నాయకుడు వేముల ప్రతాప్ ను పరామర్శించి ధైర్యం చెప్పిన తుమ్మల యుగంధర్.రోడ్డు ప్రమాదం జరిగిన వివరాలను కనుక్కొని తను డాక్టర్ గా కొన్ని ఆరోగ్య సలహాలను తెలియజేశారు.ఎంపీ ఎలక్షన్ టైం లో ఇలా జరగడం దురదృష్టమని త్వరగా కోలుకొని రానున్న రోజుల్లో పార్టీ కోసం ఉత్సాహంగా పరుగులు తీస్తావని భరోసా కల్పించారు.ఆయన పరామర్శతో వేముల ప్రతాప్ వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.యుగంధర్ తో పాటు బండి భాస్కర్ కోఆప్షన్ సభ్యులు పాషా మండల కాంగ్రెస్ నాయకులు మొగల్లపు చెన్నకేశవరావు నార్లపాటి మహేష్ వేముల భగవన్నారాయణ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మే ఒకటి నుంచి 31 వరకు గ్రామాలలో సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంప్ నిర్వహణ...

- డి.వై.ఎస్. ఓ. సురేష్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో గ్రామాలలో సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంప్ లను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడశాఖ అధికారి ఏ.సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మే 1 నుండి మే 31 వరకు ఉదయం, సాయంత్రం నెల రోజుల పాటు డి.రమేష్ కోచ్ సమక్షంలో రేగడి మద్దికుంట లో టెన్నికాయిట్, వి.సురేందర్ ఆధ్వర్యంలో రాఘవపూర్ లో హ్యాండ్ బాల్, ఏ.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వెన్నంపల్లిలో బాక్సింగ్, ఎం రాజు ఆధ్వర్యంలో అప్పన్నపేటలో వాలీబాల్ , బి సతీష్ ఆధ్వర్యంలో జూలపల్లిలో వాలీబాల్, డి.రాజు ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్ లో ఖో ఖో, టి.కుమార్ ఆధ్వర్యంలో బొంపల్లిలో వాలీబాల్ , జే శ్రీవిష్ణు ఆధ్వర్యంలో కనగర్తి లో అథ్లెటిక్స్ ,ఎం.కొమురయ్య ఆధ్వర్యంలో నందిమేడారంలో వాలీబాల్, ఎండి అస్లాం కోచ్ ఆధ్వర్యంలో గర్రెపల్లిలో వాలీబాల్ క్రీడలలో శిక్షణ అందించనున్నట్లు ఏ. సురేష్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు మహిళా చట్టాలపైఅవగాహన....



- జెండర్ స్పెషలిస్ట్ స్వప్న

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామంలో ఉపాది హామీ కూలీలకు మహిళా చట్టాలపై మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అవగాహన కల్పించారు.బేటీ బచావో, బేటీ పడావో గురించి, మహిళల హక్కులు, చట్టాలపై, అత్యవసర సమయంలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, లేబర్ కార్డు ప్రాధాన్యత, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర రాష్ట్ర పథకాలపై, ప్రమాద భీమా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భోజన్నపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి దివ్య, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం : ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

ఉద్యోగులు, యువతి యువకులు, యువజన సంఘాలు,
క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర ఆసక్తి కలిగిన వారందరికీ ఆహ్వానం.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 29: జిల్లా పరిషత్, ములుగు కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభించి, నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని ఉద్యోగులు, యువతీ యువకులు, యువజన సంఘాలు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు మరియు ఇతర ఆసక్తి కలిగిన వారందరూ స్వచ్ఛందంగా రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.



## పవన్ డ్యాన్స్ -ఫిట్నెస్ స్టూడియో ని ప్రారంభించిన తెల్లం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాచలంలో తెలంగాణ టూరిజం హెూటల్ దగ్గరలో పవన్ డ్యాన్స్ %ڈ% ఫిట్నెస్ స్టూడియో ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఈ కార్యక్రమంలో పవన్, కళ్యాణ్, మరియు డ్యాన్స్ క్లాస్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్ కు పిల్లనగ్రోవి గుర్తు కేటాయింపు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైష్ణవి ప్రసాద్ కు పిల్లనగ్రోవి ఎన్నికల గుర్తుగా కేటాయించడం పట్ల

శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ హర్షం వ్యక్తం చేశాడు.గతంలో గెలిచినా ఎంపీ అభ్యర్థులు ఎవ్వరు ప్రజలకు అందుబాటులో లేరని సాధారణ వ్యక్తులు కూడా అందలం ఎక్కే విధంగా అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే సౌమ్యుడు సామాన్యుడు అయినటువంటి వైష్ణవి ప్రసాద్ గెలుపు కోసం తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు.

బ్రహ్మశ్రీ పత్రీజీ స్థాపించిన పిరమిడ్ పార్టీ బలపరుస్తున్న స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్ పిల్లనగ్రోవి గుర్తుపై కులమతాలకు అతీతంగా ప్రతీఒక్కరు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బరిలో ఉన్న అభ్యర్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ ( ఎస్ ఎస్ టి ) చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 29 : లోక సభ ఎన్నికల నేపథ్యంలో 16- మహబూబాబాద్ పార్ల మెంటరీ పరిధిలోని 109 ములుగు అసెంబ్లీ నియోజక వర్గంలో మల్లంపల్లి , వెల్తుర్లపల్లి క్రాస్ రోడ్ లోని స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ ( ఎస్ ఎస్ టి ) చెక్ పోస్టులను ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఎన్నికల వ్యపరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ ఎస్ ఎస్ టి సిబ్బందితో మాట్లాడుతూ పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తనిఖీ చేసే సమయంలో వీడియో రికార్డింగ్ తప్పని సరిగా చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో విజయ భాస్కర్ , సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు , ఎస్ ఎస్ టి సిబ్బంది , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం...

– ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు తాళ్లపల్లి సురేందర్

ప్రజా గొంతుక ఓదెల :



ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు తాళ్లపల్లి సురేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మత పోకడలను అనుసరిస్తూ దేశ యువతను పెడదారి పట్టిస్తున్నారని వారు ధ్వజమెత్తారు.ప్రస్తుతం నరేంద్రమోదీ ఆర్ఎస్ఎస్ విధానాలను దేశమంతటా వ్యాప్తి చేయడానికి నీచ కుయుక్తులు పన్నుతున్నాడని ఆరోపించారు. దేశ గతిని మార్చే యువతకు ఉపాది అవకాశాలు కల్పించడంలో మోడీ పూర్తిగా విఫలమయ్యారని వారు అన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందని వారు విమర్శించారు. అందుకే మే 3వ తేదేన దేశ ప్రగతిని మార్చే ఎన్నికలు జరగనున్నాయని "భారత రాజ్యాంగాన్ని మారుస్తానంటూ దేశ మంతటా ప్రచారం చేస్తున్న దేశ ప్రధాని మోడీ – దేశ ఐక్యత, సమగ్రాభివృద్ధి కోసం ప్రజలతో మమేకమై ప్రచారం చేస్తున్న ఇండియా కూటమికి" మధ్య జరుగుతున్న ఎన్నికలని వారు అన్నారు. అదే విధంగా మే 3న ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని మండలాల్లో, గ్రామాలలో జిల్లా కేంద్రాల్లో ఏఐవైఎఫ్ జెండా ఎగురవేయాలని కోరుతున్నాను తాళ్లపల్లి సురేందర్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన...ఆర్.డి.ఓ. గంగయ్య




ప్రజా గొంతుక ఓదెల :

లోక్ సభ -2024 జనరల్ ఎలక్షన్స్ పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోగల ఓదెల మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి నియోజకవర్గ ఏ.ఆర్.ఓ /ఆర్.డి.ఓ. గంగయ్య పున పరిశీలించారుఈ సందర్భంగా పాలు సూచనలు అధికారులకు అందించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాకన్న మరియు గిర్ధావర్లు రాజేందర్,నర్సింగం మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ బరిలో 42 మంది అభ్యర్థులు ....

– ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

– 7 మంది అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

2024 లోక్ సభ ఎన్నికలలో 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానంలో 7 మంది అభ్యర్థుల నామినేషన్ విత్ డ్రా చేసుకున్న అనంతరం పార్లమెంట్ బరిలో మొత్తం 42 మంది అభ్యర్థులు ఉన్నట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వారి సమక్షంలో గుర్తులను కేటాయించారు.

ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 63 మంది అభ్యర్థులు 109 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని , ఏప్రిల్ 26న నిర్వహించిన స్క్రూటినీ లో వివరాలు అసంపూర్తిగా ఉండి, ఈసి నిబంధనలు పాటించని కారణంగా 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించామని తెలిపారు.

పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో నామినేషన్ పత్రాలు ఆమోదించిన 49 మంది అభ్యర్థులలో ఏప్రిల్ 29న సోమవారం ఉప సంహరణ గడువు ముగిసే వరకు మొత్తం 7 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థులైన గవ్వల శ్రీకాంత్, జాడి బాల్ రెడ్డి, మోటం రవీందర్, జుమ్మిడి గోపాల్, జాడి ప్రేమ్ సాగర్, దుర్గం సమ్మయ్య, దాగం సుధారాణి అభ్యర్థులు తమ నామినేషన్ లను విత్ డ్రా చేసుకున్నారని, నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత మొత్తం పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

ఎన్నికలలో పోటీ చేసే స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేశామని తెలిపారు. తెలుగు అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్ లో క్రమ సంఖ్య ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరికీ గుర్తింపు కార్డులు అందిస్తామని, పోటీ చేసే అభ్యర్థులు వారి పోలింగ్ ఏజెంట్లను వివరాలు సమర్పిస్తే వారికి సైతం గుర్తింపు కార్డులు




అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ, ప్రతి ఎన్నికలకు నిబంధనలు మారుతూ ఉంటాయని, ఎన్నికల సందర్భంగా మనమంతా తప్పనిసరిగా ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనలు తెలుసుకొని పాటించాలని అన్నారు.

ఎన్నికల ప్రచార నిమిత్తం నిర్వహించే ప్రతి సమావేశం ర్యాలీ, సభలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రచారం కోసం వినియోగించుకునే ప్రతి ఖర్చు వివరాలు అభ్యర్థులకు కేటాయించిన పుస్తకాలలో నమోదు చేయాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాలలో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఫీడ్ బ్యాక్ అందించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు సలహాలు, సూచనలు ఉన్నప్పటికీ తనకు తెలియజేయాలని ప్రతిరోజు ఎన్టిపిసి గెస్ట్ హౌస్ లోని ఎంప్లాయిస్ ట్రైనింగ్ సెంటర్ హాల్ నెంబర్ 2 నందు ఉదయం 10 గంటల నుంచి 10-30 వరకు అందుబాటులో ఉంటానని అన్నారు. అభ్యర్థులంతా తప్పనిసరిగా సి విజల్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, సి విజల్ యాప్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన లపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చని , వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

# నిర్దేశిత గడువులోగా హోం ఓటింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలి...

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ఎన్నికల కమీషన్ నిర్దేశించిన గడువులోగా హోం ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.

సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ఎన్టిపిసి లోని మిలినియం హాల్ లో రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో హోం ఓటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, 85 సంవత్సరాలు పై బడిన సీనియర్ సిటిజన్లకు, దివ్యాంగులు ఇంటి వద్ద ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల కమీషన్ కల్పించిందని, దీనిని అనుసరించి రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో అర్హుల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆమోదించి వారు ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.

హోం ఓటింగ్ ప్రక్రియ గురించి సంబంధిత బృందాలకు అవసరమైన శిక్షణ అందించామని, హోం ఓటింగ్ రూట్ మ్యాప్, షెడ్యూల్ రూపొందించడం జరిగిందని, బూత్ స్థాయి అధికారుల ద్వారా హోం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం సంబంధిత దరఖాస్తుదారులకు తెలియజేశామని అన్నారు.

బ్యాలెట్ పత్రాలను మే 2 నాటికి సంబంధిత హోం ఓటింగ్ బృందాలకు అందజేయడం జరుగుతుందని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8 న రెండవ విడత హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, పక్కా ప్రణాళిక ప్రకారం హోం ఓటింగ్ ప్రక్రియ



విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

అనంతరం అదనపు కలెక్టర్ రామగుండం మండలం లిమేడిపల్లి గ్రామం సందర్శించి ఓటర్ సమాచార స్లిప్ ల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. ప్రతి ఓటర్ కు తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట పాలకుర్తి తహసిల్దార్ జ్యోతి, డిప్యూటీ తహాసిల్దారులు విజయ్, తిరుపతి, స్వప్న, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగిన పరిష్కరించాలి :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 29: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన, ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖకు సంబంధించినవి (20), ఇతర శాఖలకు సంబంధించినవి (08) మొత్తం (28) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి స్వీకరించారు.

ప్రజల నుండి అందిన దరఖాస్తు లను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారు లకు కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్క రించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి, డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్



హెచ్ ఓ అప్పయ్య, డి ఎం సివిల్ సప్లయి రాంపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చందర్, డి డబ్లూఓ స్వర్ణలత లీనినా, ఎల్ డి ఎం రాజ్ కుమార్, డి ఈ ఓ పాణిని, డి సి ఓ సర్దార్ సింగ్, ఇతర జిల్లా అధికారులుపాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

కుల్కచర్ల బీజేపీ రోడుషోలో కొండా విశ్వేశ్వర్ రెడ్డికి పెరుగుతున్న ప్రజా ఆదరణ

విస్తృతంగా కొండకు అండగా బీజేపీ ముఖ్య నాయకులు ప్రచారం

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పెద్ద గేట్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలోచేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి రోడుషో ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలపరచాలనే ఉద్దేశంతో యువత గ్రామంలో ముందుండి మేము పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తామని చెప్పడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గత పది సంవత్సరాల నుండి కొండ విశ్వేశ్వర్ రెడ్డి సామాజిక సేవా దృక్పథంతో విద్య వైద్య పరంగా,నిరుపేద అనాధలకు దివ్యాంగులకు చేయూత అందిస్తున్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలో లేకున్నా ఇక్కడి ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, ఉపాధి హామీ కూలీలకు 300/-300 రూపాయలు పెంచడం,ఉజ్వల గ్యాస్ యోజన కింద ఉచిత సిలిండర్లు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ యోజన కింద సంవత్సరానికి 6000/- రూపాయలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ భూనెటి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద్ రావు, మిట్ట పరమేశ్వర్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, మాజీ సర్పంచులు జానకిరామ్, సౌమ్య రెడ్డి, బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ...

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ కమాన్ పూర్ మండల కేంద్రం, గుండారం, రామగిరి మండలంలోని నాగేపల్లి, లద్నాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం



కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి...



**- తాళ్లపల్లి మనోజ్ గౌడ్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ఎండల వేడి తట్టుకునేందుకు ప్రతి రోజూ మజ్జిగ పంపిణీ, చలివెంద్రం ప్రారంభం చేసిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్ సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రము లో అంబేద్కర్ చౌరస్తాలో సాయంత్రం 5:00 గంటలకు మజ్జిగ పంపిణీ, చలివెంద్రం ప్రారంభించడం జరిగింది. ఎండల వేడి పెరిగిన క్రమంలో దారి ప్రయాణికులకు కొంత ఉపశమనం కోసం మజ్జిగ పంపిణీ , చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని మా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి అనీ అపద ఉన్నచోట మనోజ్ గౌడ్ తప్పకుండా విద్య ,వైద్య, క్రీడా పరమైన అవసరాలకు తప్పకుండా ముందు ఉంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండీ నిషాద్ రఫీక్ , తుమ్మ రాజు కుమార్, జూపాక కుమారస్వామి, దున్నపోతల మధు, దేశెట్టి రమేష్, నాంపల్లి, ఆసరి రమేష్, పొన్నాల ఆంజనేయులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# గడ్డం వంశీ కృష్ణ తరుపున ఎన్నికల ప్రచారం చేసిన ఎమ్మెల్యే విజ్జన్న..



**- కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలి..**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి, నిట్టూరు, తుర్కల మద్దికుంట, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి గ్రామాలలో సోమవారం ఉదయం పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేస్తుందో ఈ పార్లమెంటు ఎన్నికలలో శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యారంటీలు అయిన రైతులందరికీ కనీస మద్దతు ధర , ఉపాది హామీ కూలీలకు రోజుకు రూ. 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా లక్ష రూపాయలు, రూ. 25 లక్షల వరకు క్యాష్ లెస్ వైద్య సాయం అందేలా హెల్త్ స్కీం, నిరుద్యోగులకు 30 లక్షల ఉద్యగాల కల్పన అనే పథకాలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో, అధిక ధరలతో మరియు నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో మరియు పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరి కోరారు. మళ్ళీ తిరిగి సంతోష వంతమైన ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13 వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మరియు వారి నాయకులు ఇసుక, మట్టి మాఫీయా చేసి ప్రజా సంపదను, రైతులను తాలు పేరిట అడ్డగోలుగా దోచుకున్నారని అన్నారు. కానీ మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. బి.ఆర్.ఎస్ మరియు బిజెపి పార్టీల వారికి ప్రజలందరూ మే 13వ తేదిన ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆరే సంతోష్, బండారి రాముర్తి, సందనవేని రాజేందర్ యాదవ్, ఎంగందుల ప్రదీప్, నరసింహ రెడ్డి, చింతపండు సంపత్, ఏడేళ్ళి శంకర్, తుల మనోహర్ రావు, సజ్జత్, ఆంజనేయ రావు, జి. రాజయ్య, వెలిచాల రాజయ్య, గిరినేని సంపత్ రావు, శ్రీనివాస్, మల్లా రెడ్డి, మహేందర్, రాకేశ్, తిరుపతి, గోగు రాజయ్య, కొల అనిల్, బండారి సునీల్, గంగుల వెంకటేష్, శ్రీధర్ పటేల్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ సీడ్స్ వారి 'లక్ష్మీ-ఛార్మీ' పరిశోదిత వరి క్షేత్రప్రదర్శన




ప్రజా గొంతుక ప్రతినిధి/యాదాద్రి భువనగిరి:

యాదాద్రి భువనగిరి మండలం మరియు జిల్లాలోని వంగపల్లి గ్రామానికి చెందిన రైతు చిన్నం రమేష్,లక్ష్మీ సీడ్స్ వారు నూతనంగా ఉత్పత్తి చేసి, రైతులకు విడుదల చేసినటువంటి లక్ష్మీ-ఛార్మీ అనే పరిశోదిత వరి విత్తనాణ్ణి తన 6 ఆరు ఎకరాల పొలంలో యాసంగి(రబీ) పంటగా నాటుకోవటం జరిగింది. ఈ వరి విత్తనాల గురించి కంపనీ మేనేజర్ గంగా రెడ్డి మాట్లాడుతూ,ఈ లక్ష్మీ-ఛార్మీ విత్తనాలు నాటుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని అధిక రోగనిరోధక శక్తి వుండడంవలన రైతులకు పురుగుమందు పిచికారి ఖర్చు చాల తక్కువ,మొగిపురుగు,తెల్లకంకి,సుడిదోమ లాంటి తెగుళ్లను సమర్ధవంతంగా తట్టుకుంటుంది,గాలి వర్షాలకు నేలమీద పడదు అనే విశిష్ట లక్షణాలను వివరించారు. ఈ క్షేత్రస్థాయి ప్రదర్శనలో భువనగిరి జిల్లా మార్కెట్ కి చెందిన ప్రవీణ్ ట్రెడర్స్ యజమాని ప్రవీణ్ అలాగే చుట్టు పక్కల వలిగొండ,పోచంపల్లి మరియు జనగాం మార్కెట్ల నుండీ 55 మందికి పైగా విత్తన దుకానదారులు హాజరుకావడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీ సీడ్ నేశనల్ మేనేజర్ క్రిషన్ చౌదరి విశిష్ట అతిదిగా పాల్గొన్నారు.

# 789 టీఎంసీలకు పోరాటం

**-స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్(ఎస్‌వోసీ)లో తెలంగాణ డిమాండ్**

**-కృష్ణా జలాల వివాదం**

ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా జలాల వివాదంలో వెనక్కి తగ్గకూడదనే వ్యూహంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకుపోతున్నది. రావాల్సిన జలాల్లో ఒక్క టీఎంసీని సైతం వదులుకోరాదని ముఖ్యమంత్రి రేవంత్ సర్కారు భావిస్తున్నది. ఈ మేరకు సాగునీటి శాఖకు ఆదేశాలి చ్చింది. దీంతో సాగునీటిపారుదల ఉన్నతాధికారులు కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్(కేడబ్ల్యూడీటీ-2)లో స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్(ఎస్‌వోసీ) దాఖలు చేసింది. ఇప్పటికే తన వాదనలను జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు సమర్పించింది. ఈమేరకు సాగునీటి శాఖ అధికారులు పలుమార్లు చర్చించడంతోపాటు కొత్త ప్రభుత్వంతోనూ సంప్రదింపులు చేశాక ఎస్‌వోసీ కేడబ్ల్యూడీటీకి అందజేసింది. ఆంధ్రప్రదేశ్ సర్కారు నుంచి ఎస్‌వోసీ వాదనలను ఇంకా రికార్డు చేయలేదు. అక్కడ సాధారణ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. నోటిఫికేషన్ రాకముందే వాదనలు వినిపించే అవకాశం ఉన్నా, ఆ ప్రయత్నం ఏపీ సాగునీటి శాఖ అధికారులు చేయలేకపోయారు. దీంతో ఏపీపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. కేడబ్ల్యూడీటీ పదే పదే ఎస్‌వోసీ దాఖలు చేయాలంటూ ఏపీ అధికారులకు చెప్పినా, పెడచెవిన పెట్టడంతో ట్రిబ్యునల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. చివరకు పది రోజుల కింద ఢిల్లీలో జరిగిన కేడబ్యూడీటీ-2 సమావేశంలో ఎస్‌వోసీ దాఖలు చేయడానికి కొంత సమయం ఇచ్చారు. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో ఉన్న 1050 టీఎంసీలకుగాను 789 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలనే డిమాండ్‌ను ట్రిబ్యునల్ ముందు ఉంచినట్టు సమాచారం. నిర్మాణం పూర్తయి వినియోగంలో ఉన్న ప్రాజెక్టులకు 299 టీఎంసీలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు 238 టీఎంసీలు, భవిష్యత్‌లో కట్టనున్న ప్రాజెక్టులకు 216 టీఎంసీలు, తాగునీటి అవసరాలకు 36 టీఎంసీలు కలిపి మొత్తం 789 టీఎంసీలు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. కనీస మొత్తంగా 75 శాతం లభ్యత(డిపెండబిలిటి) ఆధారంగా 555 టీఎంసీలు, 65 శాతం లభ్యత ఆధారంగా 575 టీఎంసీలు కేటాయించాలని ట్రిబ్యునల్‌కు నివేదించింది. మిగులు జలాల్లో 291 టీఎంసీలు ఇవ్వాలని కోరింది. అలాగే వీటిని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోవడానికి అవకాశం ఉంటుందని తెలంగాణ సాగునీటి శాఖ కేడబ్లూడీటీ-2 ట్రిబ్యునల్‌కు విజ్ఞప్తి చేసింది. ఏపీ వాదనలను ట్రిబ్యునల్ విన్నాక, తుది నిర్ణయం తీసుకోనుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న సాధారణ ఎన్నికలు ముగిసాక మళ్లీ వాదనలు ఢిల్లీలో జరగనున్నాయి. ఆ తర్వాత కృష్ణా జలాల వివాదం కొలిక్కి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# రిజర్వేషన్లపై ప్రధాని స్పష్టతనివ్వాలి



కులగణనకు ఎందుకు ఒప్పుకోవడం లేదు :
బీజేపీకి 16 బీసీ సంఘాల ప్రశ్న

హైదరాబాద్:
దేశంలో బీసీ/ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లపై స్పష్టమైన విధానం ప్రధానమంత్రితో ప్రకటన చేయించాలని బీజేపీని 16 బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. దేశంలోని బీసీలకు బీజేపీపై అనేక అనుమానాలున్నాయని తెలిపాయి. ఈ ఎన్నికల సందర్భంగా అన్ని రంగాలలో బీసీలకు జనాభా ప్రకారం వాటా ఇస్తామంటూ మోడీ ప్రకటించాలని కోరాయి. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర బీసీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు నీల వెంకటేశ్, విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు రాజేందర్, ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కృష్ణయాదవ్, రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మెన్ గోరిగె మల్లేష్ యాదవ్, రాష్ట్ర బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షులు కూనేరు నర్సింహాగౌడ్, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, రాష్ట్ర బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ, రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముత్యం వెంకన్నగౌడ్, రాష్ట్ర బీసీ ప్రజాసమితి అధ్యక్షులు మధుసూదన్, రాష్ట్ర బీసీ జనసమితి అధ్యక్షులు వెంకన్న, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు టిఆర్ చంద్ర సంయుక్తంగా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

%-% గత పదేండ్లుగా బీజేపీ తిరుగులేని మెజార్టీతో ఈ దేశాన్ని పాలిస్తున్నది. కానీ ఈ పదేండ్ల కాలంలో బీసీల అభివృద్ధికి, బీసీలకు చిన్న పథకం మేలు చేయడం లేదు.

%-% కులాల వారి లెక్కలు తీయమంటే బీజేపీ ఒప్పుకోవడం లేదు. అన్నీ పార్టీలూ కోరుతున్నా కానీ ఎందుకు చేయడంలేదు

%-% ఈ పదేండ్ల కాలంలో బీసీల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్లు 50 శాతానికి పెంచడం లేదు.

%-% చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు పెట్టడం లేదు. బీసీ బిల్లు పార్లమెంటులో పెడితే బీజేపీ వ్యతిరేకించింది. అన్ని పార్టీల మద్దతు ఇస్తే బీజేపీ ఎందుకు వ్యతిరేకించింది.

%-% కేంద్ర బడ్జెట్లో బీసీలకు విద్యా, ఆర్థిక, అభివృద్ధి కోసం రూ.రెండు లక్షల బడ్జెట్, కేటాయించి బీసీ విద్యార్థులు చదువుకోవడానికి ఆర్థికంగా ఆదుకోవడానికి స్కాలర్‌షిప్ స్కీం, ఫీజురీయింబర్స్ మెంట్ స్కీం హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు పెట్టాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, ఉద్యమాలు చేసిన పట్టించుకోలేదు.

%-% కేంద్ర స్థాయిలో జాతీయ బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఎందుకివ్వడం లేదు.

%-% కేంద్ర ప్రభుత్వంలో 16 లక్షల ఉద్యోగ ఖాళీలున్నాయి. వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదు. భర్తీ చేస్తే బీసీ ఉద్యోగుల సంఖ్య పెరుగుతుందని భర్తీ చేయడం లేదా?.

%-% కేంద్రంలో 100 ప్రిన్సిపల్ సెక్రెటరీ పోస్టులు ఉంటే కేవలం ముగ్గురు మాత్రమే ఓబీసీలు ఉన్నారు.

%-% ఒకవైపు 1674 ఐఏఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నా ఎందుకు భర్తీ చేయడం లేదు. భర్తీ చేస్తే బీసీలు ఎక్కువ అవుతారని భయమా?

%-% ఇక బీసీలలో ఒక్కరైనా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ కంపెనీ దిగ్గజాలు ఉన్నారా?

%-% ఒక 100 మంది కార్పొరేట్ దిగ్గజాలు ఉంటే వారికి రూ.16 లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేశారు. ఇందులో ఒక్కరైనా బీసీలు ఉన్నారా?

%-% అగ్ర కులాల వారిలో మూడు శాతం పేదవారు ఉంటే 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. అగ్ర కులాల వారు ఏనాడు తమకు రిజర్వేషన్లు కావాలని అడగలేదు. ఉద్యమాలు చేయలేదు. ఎందుకు పెట్టారు. ఇది అగ్రకులాల పక్షపాత ధోరణి అని స్పష్టంగా కనిపిస్తుంది.

-1990లో మండల్ కమిషన్ ఉద్యమంలో అన్ని పార్టీలు మండల్ అనుకూల ఉద్యమంలో పాల్గొన్నాయి. బీజేపీ దాని అనుబంధ సంస్థలు ఎవరి పక్షాన నిలబడ్డారో దేశానికి తెలుసు. ఈ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలి. ఇలా బీసీ వ్యతిరేక చర్యలు అనేకం ఉన్నాయని బీసీ సంఘాలు నాయకులు విమర్శించారు. కనీసం ఇప్పుడైనా బీసీల అనుకూల వైఖరికి మారాలని కోరారు. పైగా బీసీల అభివృద్ధి గురించి ఏ పార్టీ మాట్లాడటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీల పక్షాన మాట్లాడుతున్నారని తెలిపారు. జనగణనలో కులగణన చేసి విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు 25 నుంచి 50 శాతం శాతానికి పెంచుతామని ప్రకటించారని పేర్కొన్నారు. అలాగే చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారని తెలిపారు.



## మూడు నెలల తర్వాత

# బీఆర్ఎస్ దుకాణం బంద్

అవినీతిలో కూరుకుపోయిన కేసీఆర్ కుటుంబం

తెలంగాణ ప్రజలను మోసం చేసింది కేసీఆరే : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కడియం శ్రీహరి

హనుమకొండ చౌరస్తా: మూడు నెలల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, తీన్మార్ మల్లన్నతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. భారత రాజ్యాంగం మనందరికీ భావప్రకటన స్వేచ్ఛను ఇచ్చిందని బీఆర్ఎస్, బీజేపీకు ఓటు వేస్తే అలాంటి స్వేచ్ఛ మనకు దొరకదన్నారు. ఈ పదేండ్ల కాలంలో రాజ్యాంగ, పాలన వ్యవస్థను బీజేపీ తన గుప్పిట్లో పెట్టుకొని దేశంలో నిరంకుశ పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. మోడీ నిరంకుశ పాలనను సాగానంపాలంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమన్నారు. కేసీఆర్ రోడ్ షోలో తనను టార్గెట్ చేసి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. తెలంగాణా ప్రజలను మోసం చేసింది తాను కాదని, కేసీఆరేనని తెలిపారు. కేసీఆర్ పాలనలో వారి కుటుంబం చేసిన అవినీతి కుంభకోణాలు వెలుగుచూస్తున్నాయన్నారు. సీఎం హెూదాలో కేసీఆర్ వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేసి నాశనం చేసిందని దుయ్యబట్టారు. ఇంతవరకు వరంగల్‌కు మాస్టర్ ప్లాన్ అమలు చేయలేదని, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ లేదని తెలిపారు. పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకమని చెప్పిన కేసీఆర్.. అధికారంలోకి రాగానే వారిని ఎన్నో అవమానాలకు గురి చేసి పార్టీ నుంచి మెడలు పట్టి గెంటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతి త్వరలోనే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందని, ఉద్యమ పార్టీగా ఎక్కడ ప్రారంభమైందో అక్కడే ఆ పార్టీ భూస్థాపితమవుతందని జోస్యం చెప్పారు. హైదరాబాద్‌ను తలదన్నేలా వరంగల్‌ను మారుస్తానన్న కేసీఆర్.. ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. డాక్టర్ కడియం కావ్యకు ఓటేస్తే.. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే జనాభా ప్రాతిపదికన బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థిగా తీన్మార్ మల్లను భారీ మెజారిటీతో గెలుపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ బోడ డిన్న అతని అనుచరులు సుమారు 500 మంది నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, ఈవీ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.